## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# నిరంతర వార్తా ప్రవాహం జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 244 శుక్రవారం, ఏప్రిల్ 4, 2025 ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2




## కెసిఆర్‌కు హైకోర్టులో ఊరట

రైల్‌రోకో కేసు కొట్టివేత

## బిసి గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

అయినా కాంగ్రెస్ అగ్రనేత మద్దతు ఉంది

డిల్లీ బిసి గర్జాన సభపై పిసిసి చీఫ్



## దొంగహామీలతో ప్రజలను మోసం చేశారు

గిరిజనులకు మంత్రి పదవి లేకుండా చేశారు

మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శలు



# పనులు ఆపేయండి

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీం స్టే

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు స్టే.. కేసును సుమోటోగా తీసుకున్న ధర్మాసనం..

వందల ఎకరాల్లో చెట్లను కొట్టేస్తారా? అంత అత్యవసరం ఏమొచ్చింది?

కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి తీసుకున్నారా?..అన్న జస్టిస్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జి

తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు పనులు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశం

తమ ఉత్తర్వుల్లో ఉల్లంఘనలు జరిగితే సీఎస్ వ్యక్తిగతంగా బాధ్యత వహించాలని స్పష్టీకరణ

కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని సందర్శించి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశం.. 16కు వాయిదా



న్యూఢిల్లీ: కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం తీవ్రస్థాయిలో స్పందించింది. తమ తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆ భూముల్లో చేపట్టిన అన్ని రకాల అభివృద్ధి పనులను నిలిపివేయాలంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. చట్టాన్ని ఎలా మీ చేతుల్లోకి తీసుకుంటారంటూ ప్రశ్నించింది. కేవలం మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లను కొట్టేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టిన ధర్మాసనం.. ఇది చాలా తీవ్రమైన విషయమని, అంత అత్యవసరం ఏమొచ్చిందంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసింది. కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. భూముల్లో ఎలాంటి పనులు చేపట్టకుండా స్టే విధించింది. తమ ఆదేశాల విషయంలో ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. కంచ గచ్చిబౌలి భూముల అంశాన్ని అమికస్ క్యూరీ పరమేశ్వర్ గురువారం ఉదయం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జి మసీలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కేసును సుమోటోగా

(మిగతా 2వ పేజీలో)



## వైకాపా కుటిల రాజకీయాలపై

# అప్రమత్తంగా ఉండాలి

### పాస్టర్ ప్రవీణ్ మరణంపై దమారమే ఇందుకు నిదర్శనం

### పల్లె నిద్రతో ప్రజా సమస్యలు గుర్తించండి

అమరావతి,ఏప్రిల్3 : రాజకీయ లబ్ది కోసం బట్టకాల్చి మీద వేసే చర్యలకు వైకాపా దిగుతోందని, ఇలాంటి వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులను సిఎం చంద్రబాబు హెచ్చరించారు. అలాగే పల్లె నిద్రతో ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. ఇకపోతే పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైసీపీ చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయిన సీఎం.. పలు రాజకీయ అంశాలను ప్రస్తావించారు. ప్రవీణ్ మరణానికి సంబంధించి సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోందన్నారు. ప్రవీణ్ డెత్ మిస్టరీ ఛేదనలో సీసీ కెమెరాలది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. మనం అప్రమత్తంగా లేకుంటే.. బాబాయ్ గొడ్డలి, కోడికత్తి, గులకరాయి తరహాలో అన్నీ మనపైనే వేస్తారని అన్నారు. చేసిన మంచి చెప్పుకోవడానికి ఇబ్బందులు పడుతుంటే లేని నిందలు

(మిగతా 2వ పేజీలో)



### హెచ్‌సీయూ భూములపై

# మొండి వైఖరి వీడాలి

### హైకోర్టు చీవాట్లు పెడుతున్నా.. రేవంత్ బుద్ధి మారటం లేదు

### మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్, ఏప్రిల3 : హెచ్‌సీయూ భూముల వేలంపై సీఎం రేవంత్‌రెడ్డి మొండివైఖరిని వీడనాడాలని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ హై కోర్టు చీవాట్లు పెడుతున్నా రేవంత్ ప్రభుత్వం తీరు మారదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సీఎం అంటే బాస్ కాదు ప్రజా సేవకుడని అన్నారు. అర్ధరాత్రి బుల్డోజర్లతో హెచ్‌సీయూ యూనివర్సిటీలోకి ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని చెప్పారు. భూముల వివాదంలో విద్యార్థులను మంత్రులు

(మిగతా 2వ పేజీలో)

# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

### సభలో ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజుజు

### సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్.. బిల్లు రాజ్యాంగంపై దాడి: సోనియా



న్యూఢిల్లీ,ఏప్రిల్3 : సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎగువసభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. ఈ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ పక్రియ నిర్వహించగా. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు

(మిగతా 2వ పేజీలో)



### పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు ముగిసిన ఇరుపక్షాల వాదనలు

::: తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం ధర్మాసనం



## థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటన

::: బ్యాంకాక్ చేరుకున్న ప్రధాని మోడీ

# పనులు ఆపేయండి



తీసుకున్న ధర్మాసనం.. వారాంతం సెలవులను సద్విని యోగం చేసుకుని అధికారులు చెట్లను నరికివేయడంలో తొందరపడ్డారని అభిప్రాయపడింది. తక్షణమే ఆ భూములను సందర్శించి మధ్యాహ్నం 3:30 లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. తాము తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు, కంచ గచ్చిబౌలిలో చెట్ల నరికివేతను అనుమతించకూడదని సీఎస్‌ను ఆదేశించింది. హైకోర్టు రిజిస్ట్రార్ నివేదిక అందిన అనంతరం 3.45 గంటలకు విచారణ ప్రారంభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున న్యాయవాది గౌరవ్ అగర్వాల్, భూముల విషయంలో ఆందోళన చేస్తున్న వారి తరఫున సీనియర్ అడ్వకేట్ గోపాల్ శంకరనారాయణ్ వాదనలు వినిపించారు.

**అటవీ ప్రాంతం కాదు: ప్రభుత్వ న్యాయవాది**

కంచ గచ్చిబౌలిలో ప్రస్తుతం పనులు జరుగుతున్న ప్రదేశం అటవీ ప్రాంతం కాదని, 30 సంవత్సరాలుగా ఆ భూమి వివాదంలో ఉందని గౌరవ్ అగర్వాల్ చెప్పారు. అటవీ భూమి అని చెప్పేందుకు ఆధారాలు లేవని అన్నారు. దీంతో.. 'ఒకవేళ అటవీ ప్రాంతం కాకపోయినా చెట్లను నరికేందుకు అనుమతి తీసుకున్నారా? కేవలం 2, 3 రోజుల్లో 100 ఎకరాల్లో చెట్ల నరికివేత తీవ్రమైన అంశం. ఎవరు ఏ స్థాయిలో ఉన్నా చట్టానికి అతీతం కాదు.' అని జస్టిస్ గవాయి వ్యాఖ్యానించారు. మహారాష్ట్రలో చెట్ల నరికివేతపై దాఖలైన పిటిషన్‌పై ఇప్పటికీ విచారణ జరుగుతోందన్నారు. కాగా.. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తున్న విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారని గోపాల్ శంకర నారాయణ్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.

**నెలరోజుల్లో నిపుణుల కమిటీ వేయాలి**

చెట్ల నరికివేతపై హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్) సమర్పించిన నివేదికలోని అంశాలపై ధర్మాసనం దిగ్భ్రాంతి వ్యక్తం చేసిసింది. 'పెద్ద సంఖ్యలో చెట్లను నరికివేసి, భారీ యంత్రాలను ఉపయోగించి వందలాది ఎకరాలను అస్తవ్యస్తం చేశారు. ఈ విధ్వంసకాండ వల్ల నెమళ్లు, జింకలు ఈ ప్రాంతం నుంచి పారిపోయినట్లు చూపించే చిత్రాలు నివేదికలో ఉన్నాయి. దీనికి తోడు అక్కడ ఒక చెరువు కూడా స్పష్టంగా కనిపిస్తోంది. ఈ రిపోర్టులో పొందుపర్చిన చిత్రాలను ప్రాథమికంగా పరిశీలిస్తే.. ఈ ప్రాంతం అడవి జంతువుల నివాసానికి అనువుగా ఉంది..' అని ధర్మాసనం పేర్కొంది. అటవీ భూములు గుర్తించడానికి చట్టబద్ధమైన కమిటీలను ఏర్పాటు చేయకపోతే.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యత తీసుకోవాల్సివస్తుందంటూ..ఓ కేసులో మార్చి 4న ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొన్నామని ధర్మాసనం గుర్తుచేసింది. అటవీ భూములను గుర్తించే చట్టబద్ధమైన కసరత్తు ఇంకా ప్రారంభం కానప్పుడు, చెట్లను నరికివేసేందుకు ఉన్న 'అంత ఆందోళనకరమైన ఆవశ్యకత' ఏంటి? అని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ వ్యవహారంలో నెలరోజుల్లో నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించిన ధర్మాసనం.. ఆ కమిటీ ఆరు నెలలల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించింది. అలాగే.. కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని సందర్శించి ఈ నెల 16 లోగా అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. ఆ ప్రాంతంలో చెట్లను తొలగించడం వంటి కార్యకలాపాలను చేట్టపట్టాల్సిన అవసరం ఏంటి? చెట్ల నరికి వేత కోసం అటవీ అధికారుల నుంచి కానీ మరేదైనా స్థానిక చట్టాల కింద కానీ అనుమతులు తీసుకున్నారా? నరికివేసిన చెట్లతో రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది?..' తదితర ప్రశ్నలకు జవాబులివ్వాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది.

## కెసిఆర్‌కు హైకోర్టులో ఊరట.. రైల్‌రోకో కేసు కొట్టివేత

హైదరాబాద్,ఏప్రిల్3 : బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. 2011లో నమోదైన రైల్‌రోకో కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తెలంగాణ ఉద్యమ సమయంలో 2011 ఆగస్టు 15న సికింద్రాబాద్‌లో రైల్‌రోకో నిర్వహించారు. ఈ క్రమంలో పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా కేసీఆర్‌ను 13వ నిందితుడిగా రైల్వే పోలీసులు చేర్చారు. ఈ మేరకు ప్రజాప్రతినిధుల కోర్టులో పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు. ఈ కేసు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో.. కేసును కొట్టివేయాలంటూ కేసీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. రైల్‌రోకో జరిగిన సమయంలో కేసీఆర్ సంఘటన స్థలంలో లేరని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. కేసీఆర్ పిలుపుతోనే రైల్‌రోకో నిర్వహించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. కేసీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

## బిసి గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

**అయినా కాంగ్రెస్ అగ్రనేత మద్దతు ఉంది.. డిల్లీ బిసి గర్జన సభపై పిసిసి చీఫ్**

హైదరాబాద్,ఏప్రిల్3 : తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన బీసీ రిజర్వేషన్లపై టీపీసీసీ నేత మహేష్ గౌడ్ స్పందించారు. రాహుల్ గాంధీ బీసీ గర్జనకు హాజరవుతారని కాంగ్రెస్ ఎప్పుడు ప్రకటించ లేదని స్పష్టం చేశారు. వక్ఫ బిల్లుతో సంబంధం ఉన్న అంశాల కారణంగా రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. అయితే, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ పూర్తి మద్దతు ఇస్తారని హామీ ఇచ్చారు. అలాగే హైదరాబాదులోని సెంట్రల్ వర్సిటీ భూములపై ఇటీవల జరుగుతున్న చర్చ పై కూడా ఆయన స్పందించారు. ఐఈ÷ఖ భూములు ప్రభుత్వానికి చెందినవేనని, ఇది కోర్టు పరిధిలో ఉన్న అంశమని ఆయన తెలిపారు. విద్యాసంస్థల అవసరాల కోసమే ఈ భూములను వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో జరిగిన భూ అక్రమాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అవి నిరూపించగలమని మహేష్ గౌడ్ అన్నారు.

## దొంగహామీలో ప్రజలను మోసం చేశారు: హరీష్

హైదరాబాద్,ఏప్రిల్3 : దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి.. తులం బంగారం, 2 లక్షల రుణమాఫీ, యువతులకు స్కూటీలు ఏమయ్యాయని మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హామీలు సగం.. సగం.. ఆగం ఆగం.. అయ్యాయి.. దేవుళ్ళను మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేయడం పెద్ద విషయం కాదని అన్నారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. సేవాలాల్ జయంతి కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అధికారికంగా ప్రకటించారు.. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బిఆర్ఎస్ పార్టీది.. బంజారా భవన్ ఏర్పాటు- చేశారు, తండాలను గ్రామపంచాతీలుగా ఏర్పాటు-, మంచినీటి సరఫరా ఏర్పాటు, పాలమూరు బిడ్డ, నల్లమల బిడ్డ అనే రేవంత్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు పూర్తి స్థాయిలో రుణమాఫీ ఎందుకు చేయలేదు.. అయితే లూటీ- లేకుంటే లాఠీ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫోర్త్ సిటీ- పేరున వేల ఎకరాల భూమిని లాక్కుంటు-న్నారు.. 16 నెలల అవుతున్న పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదు.. కేసీఆర్ కిట్టు-, రమజాన్ టోఫా, రైతు బంధు, ఫీజు రీయింబర్స్ మెంట్ లు బంద్ చేశారని మండిపడ్డారు. గిరిజనులకు మంత్రి పదవి ఇవ్వని రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ప్రభుత్వ భూములు అమ్ముకోవడమే రేవంత్ రెడ్డి పని.. 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆశ చూపిన రేవంత్ రెడ్డి.. 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ మోసం చేశారు.. దమ్ముంటే గన్మెన్లు, పోలీసులు లేకుండా బోయిన్ గుట్ట తండాకురా...రుణమాఫీ అయిందా లేదా చెబుతారు అని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు.

## పీపీఎఫ్ ఖాతాదారులకు ప్రభుత్వం శుభవార్త

న్యూఢిల్లీ,ఏప్రిల్3 : ప్రావిడెంట్ ఫండ్ పీపీఎఫ్ ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పీపీఎఫ్ ఖాతాలో నామినీ పేరును అప్ డేట్ చేయడానికి లేదా జోడించడానికి ఇకపై ఎటువంటి ఫీజు ఉండదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పీపీఎఫ్ లో నామినీ మార్చుకునేందుకు ఇకపై ఛార్జీలుండవు అని దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ను కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. ఖాతాలలో నామినీ వివరాలను సవరించడం కోసం ఆర్థిక సంస్థలు ఛార్జీలు విధిస్తున్నాయని ఇటీవల తమ దృష్టికి వచ్చిందని ఆర్థిక మంత్రి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వ పొదుపు ప్రమోషన్ జనరల్ రూల్స్, 2018లో ఏప్రిల్ 2, 2025 నాటి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అవసరమైన మార్పులు చేయబడ్డాయి, ఖాతాలకు నామినీల మార్పుపై ఛార్జీని తొలగించడం జరిగింది. గెజిట్ నోటిఫికేషన్ ద్వారా.. చిన్న పొదుపు పథకాలకు నామినేషన్ రద్దు లేదా మార్పు కోసం రూ. 50 రుసుము రద్దు చేయబడిందని నిర్మలా సీతారామన్ అన్నారు. పార్లమెంటు-లో ఆమోదించబడిన బ్యాంకింగ్ సవరణ బిల్లు 2025 నిబంధనల ప్రకారం, ఇప్పుడు బ్యాంకు ఖాతాదారుల డబ్బు, లాకర్ల చెల్లింపు కోసం నలుగురు వ్యక్తులను నామినీలుగా చేర్చుకోవడానికి అనుమతిస్తుందని ఆర్థిక మంత్రి అన్నారు.

## బ్యాంకాక్ చేరుకున్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఏప్రిల్3 : ప్రధాని మోడీ బ్యాంకాక్ చేరుకున్నారు. అక్కడ ఘనస్వాగతం లభించింది. రెండు దేశాల పర్యటన కోసం గురువారం బయల్దేరి వెళ్లారు. గురువారం నుంచి థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ ఎయిర్‌పోర్టులో దిగగానే మోడీకి ఘనస్వాగతం లభించింది. థాయ్‌లాండ్ అధికారులతో పాటు భారతీయులు భారీ స్వాగతం పలికారు. తొలుత రెండు రోజుల పాటు థాయ్ లాండ్‌లో మోడీ పర్యటించనున్నారు. థాయ్‌లాండ్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావే శంలో మోడీ పాల్గొనన్నారు. పర్యటనలో భాగంగా థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవ త్రాతో కూడా భేటీ అయి ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. ఇక సాయంత్రం బిమ్‌స్టెక్ సదస్సులో మోడీ పాల్గొంటారు. ఈ సదస్సులో భారత్‌తో పాటు- థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొననున్నారు. ఇక ఈ సదస్సులో సాంకేతిక, ఆర్థిక సహకారంపై చర్చించనున్నారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు ముగిసిన ఇరుపక్షాల వాదనలు

**::: తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం ధర్మాసనం**

న్యూఢిల్లీ,ఏప్రిల్3 : తెలంగాణలో పార్టీ మారిన పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై విచారణ పూర్తయ్యింది. సుప్రీం తీర్పును రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై గురువారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇదే అంశంపై బుధవారం కూడా సుదీర్ఘవిచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. స్పీకర్ తరఫున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. గురువారం స్పీకర్ కార్యదర్శి తరఫున సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ కార్యదర్శి తరఫున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించే విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవని సింఘ్వి తెలిపారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైనదని, ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని అన్నారు. అలాగే రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమైనదని, ప్రస్తుత ఆ అంశానికి సరిపోదని సింఘ్వి కోర్టుకు తెలిపారు. దీంతో రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుని అనర్హత విధించిందని జస్టిస్ గవాయ్ తెలిపారు. మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ అంటే ఏంటి అని సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నిం చారు. న్యాయవాదులు ఇలాంటి కేసుల విషయంలో వ్యవహరించే విధానం చాలా ఇబ్బంది కరంగా ఉందన్నారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతోందని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఇటీవల సీఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటలను కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది మరోసారి ప్రస్తావించారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావని, స్పీకర్ తరఫున కూడా చెపుతున్నా అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను న్యాయవాది ప్రస్తా వించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచి అయినా రక్షణ ఉంటుందని వ్యాఖ్యా నించారని న్యాయవాది అన్నారు. దీంతో ముఖ్యమంత్రి కనీసం స్వీయ నియంత్రణ పాటిం చలేరా అని జస్టిస్ గవాయ్ ప్రశ్నిం చారు. గతంలో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని, ఆ తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా అని జస్టిస్ గవాయ్ అన్నారు. దీంతో అభిషేక్ మను సింఘ్వి మాట్లాడుతూ ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతం అని ధర్మాసనం పక్కన పెట్టింది. సీఎం మాటలు కోర్టు దిక్కారం కింద తీసుకోవాల్సి వస్తుందని జస్టిస్ గవాయ్ అన్నారు. మేము సంయమనం పాటిస్తున్నామని, మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు పిర్యాదు చేసిన తర్వాత కోర్టులో కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూసారని సింఘ్వి అన్నారు. సింగిల్ జడ్జి ఇచ్చిన సూచనలను సానుకూలంగా తీసుకుని ఉంటే కేసు ఇక్కడివరకు వచ్చేది కాదని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు.

**సుప్రీం ఆదేశాలను పాటిస్తాం: మంత్రులు**

హైదరాబాద్,ఏప్రిల్3 : సుప్రీంత ఆదేశాల మేరకు నడుచుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు కంచ గచ్చిబౌలి భూములపై డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఐటీ-, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుల సంయుక్త ప్రకటన చేశారు. కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు కోర్టు ఆదేశాలను పాటిస్తామని తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం కోరిన సమాచారాన్ని గడువులోపు పంపిస్తామని వెల్లడించారు. సుప్రీంకోర్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి విశ్వాసం ఉందని.. న్యాయం గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులపై కఠినంగా వ్యవహరించవద్దని అదనపు డీజీ సైబరాబాద్ కమిషనర్లను మంత్రులు ఆదేశించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వం వేలం వేయడాన్ని నిరసిస్తూ విద్యార్థిలోకం నిరసన వ్యక్తం చేస్తుంది. ఈ నేపథ్యంలో కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఐ-ష.. కంచ గచ్చిబౌలి స్థలాల్లో ఎలాంటి పనులు చేయొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. వెంటనే పనులన్నీ ఆపేయాలని.. హైకోర్ట్ రిజిస్టర్ ఇచ్చిన నివేదికలో చాలా కీలక అంశాలు ఉన్నాయని సుప్రీంకోర్టు తెలిపింది. ప్రభుత్వం నెల రోజుల్లో నిపుణుల కమిటీ-వెయ్యాలని ఆదేశించింది. 6 నెల్లలోపు కమిటీ నివేదిక ఇవ్వాలని సూచించింది.




## వైకాపా కుటిల రాజకీయాలపై అప్రమత్తంగా ఉండాలి

మనపై వేసే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో మంచి ఉద్దేశంతో పోస్టులు పెడుతుంటే వాటిని వక్రీకరించి చెడు సందేశాలను వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నింటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొడదామని మంత్రులకు సీఎం సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను ఆప్కాస్ ద్వారా దుర్వినియోగం చేసిందని విమర్శించారు. విచ్చలవిడి నియామకాలతో వ్యవస్థలను నాశనం చేశారన్నారు. ఒక టీటీడీలోనే 4వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు సరైన విధివిధానాలు అవసరమన్నారు. కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి ఔట్ సోర్సింగ్ నియామకాలను సక్రమ పద్ధతికి తీసుకొద్దామని తెలిపారు. స్వర్ణ గ్రామం పేరుతో ఉన్నతాధికారులు పల్లె నిద్ర చేయాలి అని సీఎం ఆదేశించారు. ఉన్నతాధికారులు 3 రోజులు, 2 రాత్రులు పల్లెనిద్ర చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి పల్లెనిద్ర, పల్లె వెలుగు, స్వర్ణ గ్రామం పేర్లు పరిశీలన చేయాలన్నారు. ఇరుగుపొరుగు రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ ఇచ్చే సంక్షేమ పథకాలు నాలుగు రెట్లు అధికమని చెప్పుకొచ్చారు. ఇంత చేసి సరైన ప్రచారం చేసుకోలేక పోతున్నాం అని కేబినెట్ అనంతరం సీఎం అన్నట్లు- తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కర్మయోగి-ట్రైనింగ్ ప్రోగ్రామ్‌పై కేబినెట్‌లో చర్చించారు. విజన్ 2047పైన మంత్రులతో చర్చించారు. శాఖలకు స్వయంప్రతిపత్తి కల్పించే దిశగా ఆప్కాస్‌ను ఎలా వినియోగించాలి, ఆప్కాస్ పైన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు- చేసే యోచనపై క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించినట్లు- తెలుస్తోంది. ఋషికొండ ప్యాలెస్‌ను వినియోగంలోకి ఎలా తీసుకురావాలి అనే అంశంపై చర్చించాలని తెలిపారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఋషికొండ ప్యాలెస్‌ను సందర్శించి అభిప్రాయలు చెప్పాలని మంత్రులతో ముఖ్యమంత్రి అన్నారు.

## రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. రాజ్యసభలోనూ దీనిపై చర్చ కోసం 8 గంటలు కేటాయించారు. అవసరమైతే సమయాన్ని పెంచనున్నారు. అనంతరం ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం ఉండటంతో బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుంది. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంపై నిస్సిగ్గుగా దాడి జరిగిందని అభిప్రాయపడ్డారు. గురువారం రాజ్యసభలోకి వెళ్లే ముందు సోనియాగాంధీ మీడియాతో మాట్లాడారు. సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే వక్ఫ్ బిల్లును ఆమోదించినట్లు-గా వ్యాఖ్యానించారు. దిగువ సభలో బిల్లును బుల్డోజర్ చేశారని చెప్పారు. అలాగే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కూడా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకే సభలోకి తీసుకొస్తున్నారని సోనియాగాంధీ ధ్వజమెత్తారు. మోడీ నిర్ణయాలు కారణంగా దేశం అగాధంలోకి నెట్టబడుతోందని.. ఈ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం కాగితంపైనే ఉంటుంది.. అందుకే దాన్ని బుల్డోజర్ చేయడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయం కోసం ఎంపీలంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని.. తరచుగా గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. బుధవారం బిల్లుపై పార్లమెంట్‌లో వాడీవేడీగా చర్చ జరిగింది. దాదాపు 12 గంటల పాటు- అధికార-ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా ఓటింగ్ పడడంతో ఆమోదం పొందింది. బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు- వేయగా.. 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఇక గురువారం ఈ బిల్లు రాజ్యసభకు రానుంది. ఇక్కడ కూడా దాదాపు 8 గంటల పాటు-చర్చ జరగనుంది. వక్ఫ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమేరకు 1995 నాటి వక్ఫ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లుప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- (జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది

## హెచ్‌సీయూ భూములపై మొండి వైఖరి వీడాలి



చులకనగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఫ్యూచర్ సిటీకి 14 వేల ఎకరాలు ఉండగా హైదరాబాద్‌లో ఉన్న భూమిని ఎందుకు తీసుకుంటున్నారని నిలదీశారు. హెచ్‌సీయూలో వన్యప్రాణులు లేవని ఎలా చెబుతారని కేటీఆర్ ప్రశ్నించారు. దయచేసి కంచె గచ్చిబౌలి 400 ఎకరాలను ఎవరు కొనవద్దని అన్నారు. ఇప్పుడు కంచె గచ్చిబౌలి భూములను ఎవరు కొన్న ఇబ్బందులు పడాల్సివస్తుందని కేటీఆర్ చెప్పారు. మూడేళ్లలో వచ్చేది తమ ప్రభుత్వమేనని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాలపై ఇదే తమ కమిట్మెంట్ అని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక అతిపెద్ద ఎకో పార్క్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఎవరైనా ఆ భూములు కొంటే మళ్లీ వెనక్కు తీసుకుంటామని తేల్చిచెప్పారు. అద్భుతమైన పార్క్‌గా మార్చి హెచ్‌సీయూకు కానుకగా ఇస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది రియల్ ఎస్టేట్ ఆలోచన అని విమర్శించారు. హెచ్‌సీయూ భూములపై ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే తాము ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ప్రభుత్వ భూములంటే ప్రజలవి.. సీఎం ధర్మకర్త మాత్రమేనని అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిందిపోయి..ప్రభుత్వ పెద్దలు ఇష్టమొచ్చినట్లుగా చేస్తామంటే కుదరదని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ ధీరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటానికి దొడ్డి కొమురయ్య స్ఫూర్తి అని కేటీఆర్ తెలిపారు. నిరంకుశత్వానికి ఎదురొడ్డి పోరాడి అమరత్వం పొందిన కొమురయ్య తెలంగాణ సమాజంలోని పోరాటతత్వానికి నిదర్శనమని ఉద్ఘాటించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం తన ప్రాణాలను పణంగా పెట్టారని కేటీఆర్ అన్నారు.



# పురిటిగడ్డ రుణం తీర్చుకోవాలి

# ప్రాంతాల అభివృద్ధికి నేను సైతం

## -ఎమ్మెల్యే జూలకంటి

జన సముద్రం న్యూస్ దుర్గి, ఏప్రిల్ 3. ప్రతిఒక్కరూ పురిటిగడ్డ రుణం తీర్చుకోవాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. గురువారం దుర్గి మండలం, కోలగుట్ల గ్రామం నందు దాదాపు కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన శ్రీ యండ్లపల్లి చంద్రమౌళి శ్రీమతి అరుంధతి కమ్యూనిటీ హాల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., పూర్వీకులు గ్రామ కరణాలుగా, ప్రజాప్రతినిధులుగా పనిచేసిన పెద్దరికాన్ని మరవకుండా స్వగ్రామానికి ఏదో ఒకటి చేయాలని వారి పిల్లలు ఆలోచించి, రుణం తీర్చుకోవడం ఆదర్శనీయమన్నారు. గ్రామాభివృద్ధిలో భాగస్వాములుగా మారిన యండ్లపల్లి కుటుంబాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించి, సన్మానించారు. అలానే కమ్యూనిటీ హాలు పక్కనే నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి టీటీడీ వారితో మాట్లాడి.., తనవంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యండ్లపల్లి వారి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, దుర్గి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతలపూడ స్టేషన్ పరిధి లో

## పలు పాత నాటు సారాయి కేసులలో నిందితుడు





జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 3 చింతలపూడి మండలం రాఘవాపురం గ్రామము కు చెందిన , ఇంజుమూడి రాంబాబు అతనిని మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ చింతలపూడి తహసిల్దార్ వారి ముందు ఇది వరకు 129 బంస్ చట్టం ప్రకారము బైండ్ ఓవర్ బాండ్ చేయగా , సదరు బాండ్ ను ఉల్లంఘించి నందుకు మరియు కొత్తగా నాటు సారాయి కేసు లో నిందితుడు గా పట్టుబడినచో సదరు బైండ్ ఓవర్ బాండ్ ను ఉల్లంఘించి నందుకు గాను ఇతనికి జరిమాన రూ.1,75,000/- చెల్లించవలసిదిగా మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ చింతలపూడి వారు నోటీస్ జారీ చేయడమైనది!

## మళ్లీ వస్తా .. అన్నీ మారాలి

## కస్తూర్బాగాంధీ స్కూల్లో ఎమ్మెల్యే తనిఖీలు





జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 3, వెల్దుర్తి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ను మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు సంబంధించిన వంటశాలలో ఉన్న సరుకులు,కూరగాయలను పరిశీలించారు. అలానే తరగతి గదులను సందర్శించారు. వసతి, అందిస్తున్న ఆహార నాణ్యత, అందుతున్న విద్యాబోధన వంటి విషయాలను నేరుగా విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థినిలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అలానే పాఠశాలలో చేయాల్సిన కొన్ని మార్పులను గుర్తించి, మళ్లీ వచ్చేసరికి చెప్పిన మార్పులు సరిచేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగా భవాని భాయి కి ఎమ్మెల్యే సూచించారు. పాఠశాలలో ఇంకా ఏమైనా మౌళిక వసతులు, సౌకర్యాలు వంటివి ఏ అవసరం ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలో అదనపు తరగతి గదులు అవసరమని గంగా భవాని భాయి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి కి వినతి పత్రం అందించారు. సాధ్యమైనంత త్వరగా నిధులు కేటాయించి, నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జనసముద్రం న్యూస్ మాచర్ల రూరల్ ఏప్రిల్ :3,
దుర్గి మండలం, కోలగుట్ల గ్రామంలో దాదాపు కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన శ్రీ యండ్లపల్లి చంద్రమౌళి శ్రీమతి అరుంధతి కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించడం జరిగింది. ఆ గ్రామంలో వారి పూర్వీకులు గ్రామ కరణాలుగా, ప్రజాప్రతినిధులుగా పనిచేసిన ఆ పెద్దరికాన్ని మరవకుండా స్వగ్రామానికి కమ్యూనిటీ హాల్, శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ నిర్మాణాలకు సంకల్పించిన యండ్లపల్లి వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి, అభినందించడం జరిగింది.

# రాజకీయాలకు అతీతంగా యువతకు ఉపాధి

### భావదారిద్ర్యం నుంచి బయటపడాలి

### ఎగువ పల్నాడు పారిశ్రామికంగా ఎదుగుతోంది

### మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

జనసముద్రం న్యూస్ మాచర్ల, ఏప్రిల్ 3.

ఎన్డీఏ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాజకీయాలకు అతీతంగా యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక SKBR డిగ్రీ కళాశాల నందు ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామిక దిగ్గజం అమర రాజా సంస్థ ఆధ్వర్యంలో జేబీఆర్ మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. యువత భావదారిద్ర్యం నుంచి బయటపడి.., ప్రపంచ స్థాయి ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఎంతో కష్టపడి చదివించిన తల్లిదండ్రులకు బాసటగా నిలవాలని కోరారు. యువత ఉపాధే లక్ష్యం, సేవా ధృక్పంథంతో మాజీ ఎంపీ గల్లా జయదేవ్ అమర రాజ సంస్థను స్థాపించి., వేల మందికి ఉపాధినిచ్చి.., ఆదుకుంటు




న్నారని వివరించారు. రాజకీయాల్లో సేవే ప్రధానం అని చాటి చెప్పిన గల్లా జయదేవ్ అందరికీ స్ఫూర్తి అని కొనియాడారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గల్లా కుటుంబం చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. మాచర్ల నియోజకవర్గం యువత కోసం ప్రాథమికంగా 10 వేల ఉద్యోగాల కల్పనకు అనేక పరిశ్రమలు, ఐటీ కంపెనీలతో ఇప్పటికే మాట్లాడటం జరిగిందన్నారు. అమర రాజాలాంటి మంచి సంస్థలు ఇస్తున్న ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గత ఆరాచక పాలనలో యువత రోడ్డున పడ్డారు!గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వలన అమరరాజ కంపెనీ పక్కరాష్ట్రలకు తరలివెళ్ళిందని, తద్వారా దాదాపు 10 వేల మంది యువత ఉద్యోగం లేక రోడ్డున పడ్డారని ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వ పాలన ప్రారంభమైన అతి తక్కువ సమయంలోనే పరిశ్రమలకు స్వర్గధామంలా ఇక్కడ పరిస్థితులను చక్కదిద్దుతున్నారని ఆయన చెప్పారు. దోచు కోవడం, దాచుకోవడం, పంచుకోవడం మాత్రమే తెలిసిన జగన్ రెడ్డికి అభివృద్ధిలో అవినీతి చూడడం బాగా తెలుసు అని ఎద్దేవా చేశారు. పల్నాడు పారిశ్రామికంగా ఎదుగు తోంది! పల్నాడు ప్రాంతం పారిశ్రామికంగా పురోగమిం చేందకు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఎంతో కృషిచేస్తున్నారని, ఆయనతో కలిసి ఎన్నో పరిశ్రమల స్థాపలనకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే జూలకంటి వెల్లడించారు. ప్రాంతాలు పారిశ్రా మికంగా ఎదిగినప్పుడే యువతకు స్థానికంగా ఉపాధి దొరకు తోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో సిస్టమ్ తీసుకోచ్చిందని ఆయన పేర్కొన్నారు. మాచర్ల నియోజకవర్గం వ్యాపార,పారిశ్రామిక రంగాలు ఉన్నతంగా ఎదగాలని, అందుకు తగిన మౌళిక వసతులను సిద్ధం చేస్తున్నట్లు ఈ సందర్భంగా చెప్పారు. అనంతరం మెగా జాబ్ మేళాలో 600 మంది నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేసుకోగా, ఎంపికైన 380 మంది ఎమ్మెల్యే జూలకంటి చేతులమీదిగా కంపెనీ ఎంపికా ధృవపత్రాలను అందుకున్నారు.

# లులూ మాల్‌కు స్థల కేటాయింపు రద్దుచేయాలి

## సిపిఎం ధర్నా

జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,ఏప్రిల్3 విశాఖనగర నడిబొడ్డున బీచ్‌లో ఉన్న హార్బర్ పార్కు స్థలాన్ని లులూమాల్ కేటాయించడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, 78వవార్డు కార్పొరేటర్ బి.గంగారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గురువారం బీచ్‌రోడ్డులో లులూమాల్ కేటాయించిన స్థలం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగారావు పాల్గొని మాట్లాడుతూ లులూ సంస్థకు 2017లో నాటి టిడిపి ప్రభుత్వం 13.83 ఎకరాలు స్థలం కేటాయించి శంఖుస్థాపన కూడా చేయించింది. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చాక ఈ స్థల కేటాయింపును ఉపసంహరిస్తూ జివో విడుదల చేసి నిలుపుదల చేసింది. నేడు టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆఘమేఘాలపై లులూమాల్‌కు స్థలం కేటాయించడానికి జివోను విడుదల చేయడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. సముద్రతీరం ప్రాంతంలో సి.ఆర్.జెడ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలకు ప్రభుత్వమే అనుమతులు ఇవ్వడాన్ని తప్పుపట్టారు. ఈ మాల్ వస్తే 15వేల ఉద్యోగాలు వస్తాయని బూటకపు ప్రచారం చేయడం సరికాదన్నారు. గతంలో ఇదే చంద్రబాబు ప్రభుత్వం ఉద్యోగాలు వస్తాయని ఆశలు కలిగించి కారుచౌకగా ప్రభుత్వ స్థలాలను టెక్‌మహీంద్ర, విప్రో, సిఎంఆర్ సెంట్రల్ వంటి అనేక ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టారు. అందులో భద్రత లేని ఉద్యోగాలు, తక్కువ జీతాలు ఇచ్చి శ్రమను దోచుకుంటున్నారు. ఇప్పుడు లులూ మాల్ వస్తే సుమారు 7అంతస్తులతో 20 షాపింగ్ మాల్స్, 8థియేటర్లు, చిల్డ్రన్స్ పార్కు, హైపర్‌మార్కెట్ వంటివి నిర్మిస్తున్నట్లు సంస్థ తెలిపింది. దీని విలువ 1500కోట్లు రూపాయలు. 99ఏళ్ళకు లీజుకిచ్చి ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ ఛార్జీలను, విద్యుత్, నీరు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడానికి పూనుకోవడమంటే ప్రజా ధనాన్ని వృధాచేయడమే. మున్సిపల్ కార్పొరేషన్ రావాల్సిన ట్యాక్స్‌లను మినహాంపు చేయబోతున్నారు. పైగా సామాన్య, మధ్యతరగతి ప్రజలు




స్వేచ్ఛగా ఇప్పుడు సముద్రతీర ప్రాంతంలో సేదతీరడం, ఆహ్వాదాన్ని, ఆనందాన్ని పొందుతున్నారు. ఈ మాల్ వస్తే ఈ స్వేచ్ఛను కోల్పోయి ప్రతిదానికి రుసుములు చెల్లించాల్సి వస్తుంది. ఈ ప్రాంతంలో నివాసముంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. తక్షణమే లులూమాల్‌కు కేటాయింపులు రద్దుచేయాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమాన్ని చేపడతామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ పర్యాటక కేంద్రంగా ఉన్న విశాఖనగరాన్ని పర్యావరణ కేంద్రంగా మార్చడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో వందలాదిమంది చిరు వ్యాపారస్తులు జీవనోపాధి పొందుతున్నారని ఈ మాల్ వస్తే వీరందరూ రోడ్డునపడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికే విశాఖనగరంలో రిలియన్స్, డిమార్ట్, వాల్‌మార్ట్, విమార్ట్‌లు వచ్చాక చిరువ్యాపారాలు తీవ్రంగా నష్టపోయారని ఇప్పుడు లులూమాల్ వస్తే చిరువ్యాపారస్తులతో పాటు హొటల్స్, సినిమాహాల్స్, టెక్స్‌టైల్స్ వంటి వ్యాపారస్తులు కూడా నష్టపోతారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుబ్బారావు, వి.నరేంద్రకుమార్, నాయకులు జి.వి.ఎన్.చలపతి,పి.వెంకటరావు, కె.కుమారి, చంద్రశేఖర్, ఎం.చంటి, వై.రాజు పాల్గొన్నారు.

# ఉడాలో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

## సిఐటియు డిమాండ్

జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,ఏప్రిల్3వి.ఎం.ఆర్.డి.ఏ పరిధిలో వివిధ పార్కుల్లో గత 30ఏళ్ళుగా పనిచేస్తున్న 11మంది గార్డెన్ కార్మికులను ఉడా అధికారులు అన్యాయంగా తొలగించారు. వీరిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని లేదా పనిచేసిన కాలానికి గ్రాట్యుటీ, శెలువులు, బోనస్‌లు చెల్లించాలని వి.ఎం.ఆర్.డి.ఏ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి వి.కృష్ణారావు డిమాండ్ చేసారు. గురువారం జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద తొలగించిన కార్మికులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ ఉడాలో సొసైటీ కార్మికులుగా ఉన్న 11మందిని 60ఏళ్ళు నిండాయన్న నెపంతో తొలగించడం దుర్మార్గం. రాష్ట్రప్రభుత్వం 62ఏళ్ళ వయో పరిమితిని పెంచిన విషయాన్ని ఆయన గుర్తుచేసారు. ప్రభుత్వ సంస్థలో గార్డెన్ కార్మికులకు ఇఎస్‌ఐ, పిఎఫ్, వారంతపు, ప్రభుత్వ, పండుగ శెలవులు, గ్రాట్యుటీ వంటి ఏ కార్మిక చట్టాలు అమలు చేయడానికి అధికారులు, ఉడా చైర్మెన్, కార్మిక శాఖ అధికారులు ఎందుకు పూనుకోవడం లేదని ప్రశ్నించారు. ముప్పైఏళ్ళుగా కార్మికుల శ్రమను దోచుకొని కలెక్టర్ జివో ప్రకారం అతితక్కువ వేతనాలు చెల్లిస్తూ 60ఏళ్ళు దాటయని రోడ్డున పడేయడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందన్నారు. 300మందికి పైగా పనిచేస్తున్న ఉడా సంస్థ కార్మికులకు తొలగించేటప్పుడు కనీసం నోటీసులు ఎందుకు ఇవ్వలేదన్నారు. వీరిని తొలగించి 6 నెలలు కావస్తున్నా ఉడా కమీషనర్, చైర్మెన్, డిసిఎల్ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. క్రింది స్థాయి అధికారులు లంచాలు తీసుకొని వారికి నచ్చినవారిని వేసుకుంటే పై అధికారులు




ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలన్నారు. తక్షణమే డిసిఎల్ జోక్యం చేసుకొని జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయలని డిమాండ్ చేసారు. తొలగించిన కార్మికులను తక్షణమే విదుల్లోకి తీసుకోవాలని లేని పక్షంలో సర్వీసు కాలానికి గ్రాట్యుటీ, ఇఎస్‌ఐ, పిఎఫ్, శెలువులు, బోనస్ చెల్లించాలని కోరారు. లేని పక్షంలో కుటుంబాలతో వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయం ఎదుట దీక్ష చేపడతామన్నారు. ఈ ధర్నాలో కార్మికులు రాంబాబు, శ్రీను, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# బస్తాలకు బస్తాలే అమ్మేస్తున్న రేషన్ డీలర్లు

### పల్నాడు జిల్లా :-స్థానిక ప్రజా ప్రతినిధులను అధికారులను మామూలతో

### మేనేజ్ చేశామని బహిరంగంగా మాట్లాడుతున్న రేషన్ డీలర్లు

పల్నాడుజిల్లాలో పిడిఎస్ మాఫియాకు రేషన్ డీలర్ల కు ఉన్న కనెక్షన్ బహిరంగ రహస్యం మొన్నటి వరకు రేషన్ దుకాణాల నుంచి కొనుగోలు చేసిన బియ్యాన్ని పి.డి.ఎస్ నిర్వాహకులు ఇతర సంచులలో సర్ది రవాణా చేసేవారు కానీ ఈసారి పి.డి.ఎస్ మాఫియా బరితెగించింది. పోలీసులకు రెవెన్యూ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులకు స్థానిక ప్రజా ప్రతినిధులుకు నెలవారి మామూలు ఇస్తున్నామని డైరెక్ట్ గా రేషన్ బియ్యం ప్రభుత్వ గోదాముల నుంచి వచ్చే సంచుల్లోనే తరలించి రీసైక్లింగ్ కు తరలిస్తున్నారు పల్నాడు జిల్లా రేషన్ బియ్యం నేరుగా మిల్లర్లు లేదా పిడిఎస్ రైస్ బడా మాఫియా కు తరలించి సొమ్ము చేసుకుంటున్న విషయం తెలిసిందే ఇటీవల వరకు పల్నాడు జిల్లాలో పిడిఎస్ మాఫియాతో రేషన్ దుకాణాల నిర్వహకులు కుమ్మక్కయ్యారు పల్నాడు జిల్లాలో అన్ని ప్రాంతాల్లోని రేషన్ దుకాణాల నుంచి నిత్యం రేషన్ బియ్యం నేరుగా అమ్మేస్తున్నారు ప్రధానంగా నగరాలలో చాలామంది ప్రజలు రేషన్ బియ్యం తినడం లేదు నిత్యం రేషన్ దుకాణం నుంచి ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ దందా 21వ తేదీ వరకు నిర్విరామంగా కొనసాగుతుంది అందులో భాగంగా నిత్యం 3 టన్నులు పైచిలుకు బియ్యం పిడిఎఫ్ మాఫియా చేతుల్లోకి నేరుగా వెళ్ళిపోతుంది ప్రభుత్వం పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ కింద పంపిణీ చేసే బియ్యము కొనుగోలు చేయవద్దని అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని చెబుతూనే ఉన్న6 ఏ కేసులు నమోదు చేస్తున్న పిడిఎస్ మాఫియా మాత్రం వెనక్కి తగ్గేదే లేదు అంటున్నారు. అందుకు రేషన్ డీలర్ల వెన్నుదన్నె కారణం పౌర సరఫరాల శాఖ అధికారులు, ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు రేషన్ బియ్యంను పట్టుకొని నెలలు గడిచిపోయాయి. రేషన్ బియ్యం బహిరంగంగా దొరికిపోతే తాము స్వచ్ఛంద సంస్థలకు అనాధ ఆశ్రమాలకు మదర్శాలకు డొనేట్ చేసేందుకు సంబంధిత బియ్యాన్ని తీసుకువెళ్తున్నామని కేసుల నుంచి




తప్పించుకుంటున్న ఘటనలు ఉన్నాయి ప్రధానంగా రేషన్ డీలర్ల పై చర్యలు తీసుకోకపోవడంతోనే వారు పిడిఎస్ మాఫియాతో మిలాకత్ అయ్యి ప్రభుత్వ బియ్యాన్ని పేదలకంటే గద్దలకే అంట గడుతున్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి రేషన్ బియ్యం లెక్కల వారీగా దుకాణాలకు రాకుండా నేరుగా డీలర్లు చెప్పిన లెక్కల ప్రకారం తక్కువ మొత్తంలో దంపు చేసి మిగిలిన మొత్తాన్ని పిడిఎఫ్ మాఫియా కె లేదా రైస్ మిల్లర్లకు నేరుగా అమ్మేసుకుంటున్నారని వాదనలు ఉన్నాయి. పల్నాడు జిల్లా కేంద్రంగా జరుగుతున్న పిడిఎస్ మాఫియా కు అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు అండగా ఉన్నారని ఆరోపణలు ఉన్నాయి .

# కొయ్యలగూడెంలో పలు క్రైస్తవుల సంఘాల ఆధ్వర్యంలోశాంతి ర్యాలీ నిర్వహించారు

జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్ , ఏప్రియల్ 03,ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని కొయ్యలగూడెం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎం. దేవసహాయం ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో ఇటీవల కాలంలో అనుమానస్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల కు సంఘీభావం తెలియజేస్తూ ,హత్యకు కారణమైన దోషులను శిక్షించాలని కోరుతూ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో జిడిఎం చర్చ్ వద్ద నుండి వివిధ క్రైస్తవ సంఘాల కాపరులు, విశ్వాసులు, ర్యాలీగా బయలుదేరి తాసిల్దార్ కార్యాలయం వరకు వచ్చి తాసిల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎం. దేవసహాయం మాట్లాడుతూ క్రైస్తవ ప్రబోధకులు ప్రవీణ్ పగడాల మృతి తమకు ఎంతో దుఃఖాన్ని మిగిల్చిందని, ఆయన మరణం సాధారణ ప్రమాదమా, లేక ఎటువంటి అనుమానస్పద విషయాలు ఉన్నాయా అన్న పరిస్థితిలో, సమగ్ర విచారణ జరిపి, ప్రవీణ్ పగడాల కుటుంబానికి న్యాయం చేకూర్చి, క్రైస్తవ సమాజాన్ని కాపాడాలని అన్నారు. సమాజానికి అహింస మార్గాన్ని అందించాలని శాంతియుత ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సెక్రటరీ బాలస్వామి మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నడూ లేని విధంగా క్రైస్తవులకు చెందిన చర్చిలను కూల్చి వేస్తున్నారని, క్రైస్తవులను అన్యాయంగా చంపేస్తున్నారని, ఎవరి దేవుని వారే పూజించుకునే హక్కు లౌకిక రాజ్యంలో ఉన్నది కాబట్టి, ప్రభుత్వం గుర్తించి



క్రైస్తవులకు ఎటువంటి హాని జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బి. శామ్యూల్ రాజు, ట్రెజరర్ కొప్పుల. దానియేలు (కర్మెలు ఆత్మీయ సహవాసము వ్యవస్థాపకులు), పాల్ అన్న, బెంజిమెన్, సింగ్, కే బాబురావు, టి .ఎన్. స్నేహన్, మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో గల చర్చిల పాస్టర్లు, క్రైస్తవ సోదరి, సోదరమణులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత:మైనారిటీ వెల్ఫేర్ అధికారి అబ్దుల్ రబ్బాని

**గుడివాడలో అంజుమన్ భవన్... షాదీ ఖానా ప్రాంతాల పరిశీలన.**

**మైనార్టీ సోదరులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ఎమ్మెల్యే రాము కృషి:టిడిపి నేత వెనిగండ్ల రామకృష్ణ**

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.03.

మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఆ దిశగా ఎమ్మెల్యే రాము సూచనలతో గుడివాడలో మైనారిటీ సోదరుల సంక్షేమానికి జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగతిన పూర్తి చేస్తామని కృష్ణాజిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ రబ్బాని అన్నారు.కృష్ణాజిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ రబ్బాని గుడివాడ పట్టణంలో గురువారం ఉదయం పర్యటించారు. టిడిపి నాయకుడు వెనిగండ్ల రామకృష్ణ (నాని), మరియు గుడివాడ మైనార్టీ పెద్దలతో కలిసి ఓల్డ్ బైపాస్ రోడ్డులోని అంజుమన్ భవన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను రబ్బానీ పరిశీలించారు. భవనంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని మున్సిపల్ అధికారులు... రబ్బాని మరియు వెనిగండ్ల రామకృష్ణకు వివరించారు. గుడివాడ మైనార్టీ పెద్దల విజ్ఞప్తుల మేరకు అంజుమన్ భవన్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా....మున్సిపల్ అధికారులకు మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ పలు సూచనలు చేశారు.అనంతరం బైపాస్ రోడ్డులోని షాదీ ఖానా భవన



పరిసరాలను పరిశీలించిన రబ్బాని... భవన నిర్మాణానికి అంచనాలు రూపొందించి తమకు పంపాల్సిందిగా మున్సిపల్ అధికారులకు చెప్పారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచనల మేరకు నేడు గుడివాడలో పర్యటించినట్లు మైనారిటీ సంక్షేమ శాఖ కృష్ణాజిల్లా అధికారి అబ్దుల్ రబ్బాని అన్నారు. గుడివాడలో మైనార్టీ వర్గాల అభ్యున్నతికి జరిగే అభివృద్ధి పనులను పరిశీలించామని, అంజుమన్ భవన నిర్మాణ పనులు త్వరగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంచనాలు రూపొందించిన తర్వాత ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో షాదీ ఖానా నిర్మాణ పనులు కూడా త్వరలో ప్రారంభం అయ్యేలా శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అబ్దుల్ రబ్బాని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటినుండి గుడివాడలో ముస్లిం వర్గాల అభ్యున్నతికి ఎమ్మెల్యే రాము చేస్తున్న కృషి ఎనలేనిదని గుడివాడ మైనార్టీ పెద్దలు అన్నారు. గుడివాడలో మైనార్టీల



సుదీర్ఘ సమస్యల పరిష్కారానికి సచివాలయంలో ఎమ్మెల్యే రాము చేస్తున్న ప్రయత్నాలకు.... గుడివాడ ముస్లింల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మైనార్టీ పెద్దలు పేర్కొన్నారు. గుడివాడలో మైనార్టీ సోదరులకు ఇచ్చిన ప్రతి హామీని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తప్పకుండా నెరవేరుస్తారని ఈ సందర్భంగా టిడిపి నాయకుడు వేనిగండ్ల రామకృష్ణ (నాని) అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో గుడివాడలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు రానున్న రోజుల్లో జరగనున్నట్లు ఆయన చెప్పారు.ఈ పర్యటనలో మున్సిపల్ డి.ఈ సతీష్ చంద్ర, ఏ.ఈలు రాజేష్, శివాజీ, టిడిపి మైనార్టీ నాయకులు షేక్ జానీ, షేక్ ఇబ్రహీం,సయ్యద్ మున్వర్, సయ్యద్ జబీన్, మహమ్మద్ రఫీ,షేక్ సర్కార్, రహీం, రబ్బాని, కరీముల్లా, టిడిపి నాయకుడు పట్టపు చిన్న, పలువురు మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.

# జనం గుండె గొంతుకలైన 100 మంది అక్షర యోధులకు పురస్కారాలు

**ఈనెల 12న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం లో ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు ప్రదానోత్సవం**

**2024 లో 45 మంది, 2025 లో 45 మంది ఎంపిక, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేకంగా 10.**

**ఈ ఏడాది 25 విభాగాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని ఒక్కో ఉమ్మడి జిల్లా నుండి ఒకరిని ఎంపిక చేశాం**

**గ్రహీతలకు రూ. 5వేలు నగదుతో కూడిన పురస్కారం, ప్రశంసాపత్రం, రూ.20 లక్షల ప్రమాద బీమా**

**ముఖ్య అతిథులుగా సుప్రీంకోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ గారు మరియు అత్యున్నత తెలుగు ప్రముఖులు, ఆత్మీయులు**

**తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు వెల్లడి**

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 3, విజయవాడ అక్షరాస్త్రాలతో సమాజాన్ని చైతన్య పరిచే బృహత్తర బాధ్యతను నిర్వర్తిస్తున్న జర్నలిస్టులకు ' ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు' అందించి, గౌరవించాలని 'తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం నిర్ణయించిందని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల నుండి 100 మంది ఉత్తమ జర్నలిస్టులకు ఈ నెల 12 తారీఖున విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పురస్కారాలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భారత సుప్రీంకోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకట రమణ ముఖ్య అతిథిగా హాజరై తన స్వహస్తాలతో పురస్కారాలు అందజేయనున్నట్లు మేడవరపు రంగనాయకులు తెలిపారు. విశిష్ట అతిథిగా రాష్ట్ర మంత్రి, ప్రముఖ సినీ నటుడు, నిర్మాత, పలువురు ప్రముఖులు హాజరవుతున్నట్లు వివరించారు.



2024 లో 45 మంది, 2025 లో 45 మంది, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేకంగా 10 పురస్కారాలు అందిస్తున్నామన్నారు. గత ఏడాదికి సంబంధించి ఉత్తమ జర్నలిస్టులను గతంలోనే ప్రకటించామని, ఈ ఏడాది 25 విభాగాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని ఒక్కో ఉమ్మడి జిల్లా నుండి ఒకరిని ప్రతిభ, అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేశాం అన్నారు. ఎంపిక కాబడ్డ వారికి రూ. 5వేలు నగదుతో కూడిన పురస్కారం, ప్రశంసాపత్రం, రూ.20 లక్షల ప్రమాద బీమా అందజేయనున్నట్లు వెల్లడించారు. అక్షరాన్నే నమ్ముకుని ఎన్నో ఏళ్లుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న వారికి ఇటువంటి ప్రోత్సాహం ఎంతగానో ఉత్తేజాన్నిస్తుందని, వృత్తి పట్ల మరింత నిబద్ధతను, అంకిత భావాన్ని పాదుకొల్పడానికి దోహదపడుతుందని ఆశిస్తున్నామన్నారు. జర్నలిస్టు సంఘాలంటే పోరాటాలకు, సంక్షేమ కార్యక్రమాలకు మాత్రమే పరిమితమయ్యే మూస ధోరణికి పరిమితం కాకుండా



జర్నలిస్టులను వృత్తిపరంగా ప్రోత్సాహించే వినూత్న కార్యక్రమానికి తమ తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం శ్రీకారం చుట్టడం సంతోషదాయకం అన్నారు. పురస్కారాలు అందుకున్న వారిలో అన్ని రకాల పత్రికల్లో, మీడియాలో పనిచేస్తున్న వారు, పలు జర్నలిస్టు సంఘాలకు చెందిన వారు ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు. జర్నలిస్టు ప్రతిభే ప్రామాణికంగా, అత్యంత పారదర్శకంగా పురస్కార గ్రహీతలను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలోనూ విశేష ఆదరణ పొందుతున్న తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం సభ్యులు, రాష్ట్ర, జిల్లా నాయకులు భారీగా తరలిరావాలని ఈ కార్యక్రమం విజయవంతంలో పాలుపంచుకోవాలని కోరారు. జర్నలిస్టులను గౌరవించడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడమేనని, కావున జర్నలిస్టు సంఘాలకు, ప్రాంతాలకు, పత్రికలకు అతీతంగా ప్రతి ఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మేడవరపు రంగనాయకులు విజ్ఞప్తి చేశారు.



జనసముద్రం న్యూస్ మాచర్ల : ఏప్రిల్ 3,

మాచర్ల పట్టణం, మండాది రోడ్ లోని శ్రీ రామకృష్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద సేవాశ్రమం నందు పదవ తరగతి పూర్తయిన విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ సెంటర్ ను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు శ్రీ జూలకంటి గౌతమ్ రెడ్డి శ్రీ జూలకంటి అక్కిరెడ్డి




## దేశం క్రమంగా నియంతృత్వంలోనికి వెలుతుందా - పొత్తూరి సురేష్ కుమార్ సుప్రీం కోర్టు న్యాయవాది.

జనసముద్రం న్యూస్,ఉక్కు నగరం, విశాఖపట్నం,ఏప్రిల్,3

2014 నుండి దేశంలో రాజ్యాంగ హక్కులు ఒక్కొక్కటి కాలరాస్తూ ,నేడు బుల్డోజర్ జస్టిస్ అమలు జరుగుతుందని,దేశంలో మాబ్ లించెంగ్, రోజు రోజుకు పెరుగుతున్నాయి అని సుప్రీం కోర్టు న్యాయవాది,రచయిత పొత్తూరి సురేష్ కుమార్ అన్నారు. ఈ రోజు %ఖఫూా ఆ ూూా+ూ% ఆధ్వర్యంలో ఉక్కు నగరంలో " రాజ్యాంగాన్ని కాపాడుకుందాం – దేశాన్ని కాపాడుకుందాం" అనే అంశంపైన జరిగిన సదస్సు లోబి స్వతంత్రాన్ని పాలకులు కాలరాసు _న్నారని , ప్రజల సమస్యలను ప్రక్కదారి పట్టిస్తూ మతం గురించి, ఈబట్టలు వేసుకోవాలి, ఏమితినాలి, అంశాలపై వందలాది సంవత్సరాలుగా కలిసిమెలిసి జీవిస్తున్న ప్రజల మధ్య రాజ్యాంగం లో పొందుపరచిన సోదర భావానికి విఘాతాన్ని పాలకులు కలిగిస్తున్నారని దీని యెడల ప్రజలు అప్రమత్తంగా మెలగాలని , ప్రజలకు రాజ్యాంగంలోని హక్కులు తెలియ చేయాలని అప్పుడే ప్రజలు రాజ్యాంగాన్ని కాపాడుకుంటారని అన్నారు.సిఐటియూ మాజీ ప్రధాన కార్యదర్శి ఎమ్.కృష్ణారావు మాట్లాడుతూ దేశంలోని ప్రతి పౌరుడికి హక్కులు రాజ్యాంగంలో ఉన్నాయని అందుకు కేజీ నుండి పిజి వరకు ప్రతి తరగతిలో పాఠ్యాంశంగా చేర్చి బోధించాలని అందుకు ప్రభుత్వాలు ఆలోచించాలని అన్నారు. సదస్సు కు అధ్యక్షత వహించిన టీ ,చిరంజీవిమాట్లాడుతూ అట్టడుగు ప్రజలకు 85%(ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ) మందికి హక్కులు కల్పించాడనీ వీటిని రక్షించుకోవడానికి ప్రతిన వినాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసి డెంట్ ఎస్.సత్య నారాయణ, బిసీ ఎంప్లాఈస్ ఉపాధ్యక్షులు , బిఎంఎస్ ఈఎఫ్ ఇంచార్జి గురాసింగ్ ,పాల్గొన్నారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ సాంస్కృతిక కళాకారులు రాజ్యాంగంపై పాడిన పాట శ్రోతలను ఆలోచింపచేశాయి.



## రామాలయ నిర్మాణానికి రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళం.

గోకవరం. జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 03:ఏజెన్సీ ప్రాంతమైన అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం బొడ్లంక గ్రామంలోని రామాలయం ఆలయం నిర్మాణానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయల విరాళం అందజేశారు. బొడ్లంక గ్రామానికి చెందిన సర్పంచ్ బోను రాఘవ, బీజేపీ నాయకురాలు శ్రీరామ స్వప్నకుమారి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆలయ కమిటీలు సభ్యులు గత రెండు నెల క్రితం కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి రామాలయం ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని వారికి కంబాల శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా గోకవరం తంటి కొండ రోడ్డులోని సీఎండి కార్యాలయం వద్ద గురువారం లక్ష రూపాయలు విరాళాన్ని కమిటీ సభ్యులకు కంబాల శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు,బీజేపీ నాయకులు, మామిడి అయ్యప్ప, బీజేపీ గోకవరం మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, బత్తుల నానాజీ, ప్రగడ ప్రభ, పసల గణేష్, గ్రామస్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు..



## ఏపీలో ఈ నెల 30 నుంచి ఒప్పంద టీచర్ల సర్వీసు నిలిపివేత

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 3.ఏపీలో ప్రభుత్వ పాఠశాలల్లో మినిమం టైం స్కేల్తో పనిచేస్తున్న డీఎస్సీ-1998, 2008 కాంట్రాక్టు టీచర్లకు ఏప్రిల్ 30 నుంచి ఒక నెల వారి సేవలను నిలిపివేస్తూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఏటా జూన్ ఒకటో తేదీ నుంచి ఏప్రిల్ 30 వరకు వీరు పనిచేస్తారు. మే నెలలో వీరి సేవలను నిలిపివేసి, జూన్ నుంచి మళ్లీ కాంట్రాక్టు పునరుద్ధరిస్తున్నారు....




## అద్భుత ప్రతిభ కనబరచిన చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజుకు రాష్ట్రస్థాయిలో ప్రశంస పత్రము అందజేత

చొప్పదండి(జనసముద్రం న్యూస్):తేది: 03.04.2025 గురువారము రోజున కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తెలంగాణ హైదరాబాద్ వారు మున్సిపల్ కమిషనర్లతో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సమావేశములో 2024, 25వ ఆర్థిక సంవత్సరమునకు గాను ఆస్తిపన్ను వసూళ్లలో 84.10 శాతం సాధించినందున రాష్ట్రస్థాయిలో అద్భుత ప్రతిభ కనబరచినారని చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజును అభినందిస్తూ ప్రశంస పత్రము అందజేసినారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఇందుకు సహకరించిన కార్యాలయ సిబ్బంది మేనేజర్ డి. ప్రశాంత్కుమార్, ఇంచార్జీ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్. సుధాకర్, జూనియర్ సహాయకులు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు మరియు ఇతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసినారు.



## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.03)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్సీ నల్లి కంటి సత్యం,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పంజాల రామాంజనేయులు గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోట్టోల శ్యామ్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాల్ రెడ్డి మరియు మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల ముఖ్యులు,దొడ్డి కొమరయ్య విగ్రహ ఏర్పాటు ఉత్సవ కమిటీ చైర్మన్ సోమ రమేష్ కురుమ,జాన సత్యనారాయణ కురుమ ముఖ్య సలహాదారులు,సోమ గోపాల్ కురుమ ముఖ్య సలహాదారులు,సోమ శంకర్ కురుమ ముఖ్య సలహాదారులు,సోమ ముత్యాల కురుమ మండల కురుమ సంఘం అధ్యక్షులు,మంగ అశోక్ కురుమ ఉపాధ్యాక్షులు,గూద శ్రీశైలం కురుమ ప్రధాన కార్యదర్శి,చీర ఐలయ్య కురుమ ఉపాధ్యక్షులు,వివిధ గ్రామాల కురుమ సంఘల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వరికెపూడిశెల ప్రాజెక్టు పూర్తి చేస్తాం : అక్కిరెడ్డి, గౌతమ్ రెడ్డి




జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 3, మాచర్ల, వెల్దుర్తి.

వెల్దుర్తి మండలం లోని వరికెపూడిశెల ప్రాజెక్టును అంకుఠిత దీక్ష తో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలో పూర్తి అవుతుందని టీడీపీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, గౌతమ్ రెడ్డి లు అన్నారు. మాచర్ల పట్టణం లోని మండాది రోడ్ లో ఉన్న స్వామి వివేకానంద సేవా ఆశ్రమంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.



## వైసీపీ నేత 'ఇమ్మడి' కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వాసు బాబు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3

ద్వారకాతిరుమల, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు ఇమ్మడి నాగేశ్వరరావు (నాగు) తండ్రి నారాయణ రావు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు ఉంగుటూరు మాజీ శాసనసభ్యులు పుప్పాల వాసు బాబు గురువారం ఉదయం ఆయన ప్రగాఢ సానుభూతి అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ క్రమంలో పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, రుద్ర శివాజీ,రుద్ర శివాజీ, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు,అచ్యుత్ యేసు, ఇమ్మడి శ్రీనివాస్,మానుకొండ సుబ్బారావు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్. 03)



జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మండలం అవుషాపూర్ గ్రామానికి చెందిన జిల్లాల యాదిరెడ్డి తండ్రి మైసిరెడ్డి వయస్సు 81 సం.లు గురువారం రోజున మధ్యాహ్నం 2:00 గంటలకు తన వ్యవసాయ పొలంకు వెళ్లగా,విబిఐటి కాలేజ్ రోడ్డు నుండి ఎన్ హెచ్ 163వైపు అవుషాపూర్ కి వస్తున్న మోటార్ సైకిల్ అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి యాదిరెడ్డిని టక్కరించగా తలకు బలమైన రక్త గాయం కాగా చికిత్స నిమిత్తం ఘట్కేసర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా డాక్టర్ పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించారు. మృతుని కుమారుడు జిల్లాల రంగారెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు మొదలుపెట్టారు.




## పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో నీరు నిల్వ

### మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకొని నీటి నిల్వ తొలగించి,డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరించేందుకు తక్షణ చర్యలు చేపట్టేలా సూచనలు

### -స్వయంగా పర్యవేక్షించిన కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్. 03)

జనసముద్రం న్యూస్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో నీరు నిల్వగా, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి గారు స్వయంగా పర్యవేక్షణ నిర్వహించారు. మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుని మ్యాన్‌హోల్‌లు తెరిపించి, నీటి నిల్వ తొలగించి, డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించేందుకు తక్షణ చర్యలు చేపట్టేలా సూచనలు అందించారు. తక్షణ స్పందనతో సమస్యను పరిష్కరించిన మున్సిపల్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ రోజు రాత్రి మరియు రేపు కూడా వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేకంగా కరెంట్ స్థంభాలకు, నీటిలో మునిగిపోయిన విద్యుత్ తీగలకు తాకకుండా జాగ్రత్తలు పాటించాలని, అత్యవసర పరిస్థితులు తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని అన్నారు. వర్షపు నీటితో రహదారులు మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నందున, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి సూచించారు.

# కలెక్టర్,ఏఎస్పీతో కలిసి సన్న బియ్యం పంపిణీ చేసిన శాసనసభ్యులు బాలునాయక్

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 03 : డిండి :–తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని రేషన్ షాపు(2) వద్ద జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఏఎస్పి మౌనిక తో కలిసి దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి సన్న బియ్యం పేదలకు అందించే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రేషన్ కార్డులు ఉన్నవారికి పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి,వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. సన్న బియ్యం పథకం ద్వారా అర్హత గల ప్రతి కుటుంబానికి నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన గుర్తు చేశారు. రేషన్ కార్డుల వారికే కాకుండా,ప్రభుత్వ పాఠశాలలో,గురుకులాల్లో సంక్షేమ హాస్టల్లో సన్నబియ్యం పథకం అమలవుతుందని గుర్తు చేశారు. అర్హత గల ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, నూతన ముగా రేషన్ కార్డుల పంపిణీ త్వరలోనే జరగబోతుందని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగు తుందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించక తో పాటు,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇస్తుందని, మహిళా సంఘాలకు బస్సులను కేటాయించి,వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం ఇవ్వబోతుందని, ఈ కార్యక్రమాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం



కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ సన్న బియ్యం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని పౌష్టిక ఆహారాన్ని పొందాలని,ఈ పథకాన్ని దుర్వినియోగం చేయొద్దని ఆమె గుర్తు చేశారు. నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ త్వరలోనే ప్రారంభమవుతుందని ఆమె గుర్తు చేశారు. అర్హులైన ప్రతివారికి రేషన్ కార్డు అందుతుందని ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని కలెక్టర్ గుర్తు చేశారు. రాజీవ్ యువ వికాసం కార్యక్రమానికి నిరుపేద యువకులు దరఖాస్తు చేసుకొని స్వయం ఉపాధి పొందాలని కలెక్టర్ సూచించారు. రాజీవ్ యువ వికాసం స్కీం సందర్భంగా కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం అప్లై చేసుకున్న వారికి ఒకటి,రెండు రోజులలో జారీ చేయాలని ఈ సందర్భంగా తాసిల్దారును కలెక్టర్ ఆదేశించారు. దేవర కొండ ఏఎస్పీ మౌనిక మాట్లాడుతూ ప్రభుత్వం చేత ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఈ సన్న బియ్యం పథకాన్ని లబ్దిదారులు దుర్వినియోగం చేయకుండా, ఇతరులకు విక్రయించ కుండా, తమ కుటుంబ సభ్యులకు వాడుకోవాలని, ఎవరైనా సన్నబియ్యాన్ని బ్లాక్ మార్కెట్కు తరలిస్తే పోలీస్ శాఖ నుండి కఠినమైన చర్యలు తీసుకోబడతాయని ఆమె అన్నారు .దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి మాట్లాడుతూ, దేవరకొండ డివిజన్లో సన్న బియ్యం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని లబ్ధిదారులకు సకాలంలో అందించేందుకు రెవెన్యూ శాఖ పక్షాన మేము కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. దిండి మండలంలో 34 రేషన్ దుకాణాలు ఉన్నాయని అందరూ కూడా సరైన సమయంలో లబ్ధిదారులకు రేషన్ అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ హరీష్ అధ్యక్షత వహించగా ,డిండి మండల స్పెషల్ ఆఫీసర్ అనంతరెడ్డి, తాసిల్దార్ అంబటి ఆంజనేయులు,ఎంపీడీవో వెంకన్న, డిటిసిఎస్ శ్రీనివాస్ గౌడ్,ఎంపిఓ అబ్రహం,మండల అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్,పార్టీ సీనియర్ నాయకులు చింతలపూడి భాస్కర్ రెడ్డి,యాదగిరిరావు, తూము బుచ్చిరెడ్డి,తూము సుమిత్ రెడ్డి,ధ్యాప వెంకటరెడ్డి,ఓర్సు అంజయ్య,డిండి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డమీది సాయి,గుర్రం రాములు,మేకల కాశన్న,సలయ్య,నూకం వెంకటేష్, పొలం లక్ష్మణ్,పోలా వెంకటేష్ ,మల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,లక్ష్మణ్ నాయక్, పోషాలు,సూదిని రాజేందర్ రెడ్డి,సర్వం నాయక్,రేఖ్య నాయక్ ,గ్రామ కార్యదర్శి జంగయ్య, రేషన్ డీలర్ కానుగుల మంజుల శ్రీనివాస్,మండల పరిధిలోని రేషన్ డీలర్లు,కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు ,లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.



## స్పెషల్ ఆఫీసర్ గా అనంతరెడ్డి

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 03 : డిండి :–నల్లగొండ జిల్లా డిండి మండలానికి ప్రత్యేక అధికారిగా నల్లగొండ జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి పిన్నపురెడ్డి అనంతరెడ్డి మండలానికి నూతనముగా నియామకమై,ఇటీవల బాధ్యతలు చేపట్టారు. మండలంలోని అధికారులతో,మండల పరిషత్ ఆధ్వర్యంలోని అధికారుల సమన్వయంతో డిండి మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు.



## నలుగురు నకిలీ పోలీసులు అరెస్టు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 భీమడోలు

పోలీసు యూనిఫామ్ ధరించి జాతీయ రహదారుల పక్కన వ్యాపారస్థులను బెదిరిస్తున్న నలుగురు నకిలీ పోలీసులను భీమడోలు సీఐ యూజే విల్సన్ ఆధ్వర్యంలో దర్యాప్తు బృందం పట్టుకున్నారు. ఈనెల 1వ తేదీన గుండుగొలను– కొవ్వూరు జాతీయ రహదారి లక్ష్మీపురంలో కారులో టీకొట్టుకు వచ్చి తామంతా పోలీసులమని అర్ధరాత్రి కొట్టు ఎందుకు పెట్టారని రూ. వెయ్యి ఇస్తే వదిలేస్తామని బెదిరించారు. దీనిపై కేసు దర్యాప్తు చేసిన పోలీసులు పూళ్లకు చెందిన బి. ప్రశాంత్ కుమార్, పి. సురేంద్రకుమార్, కె. రోహిత్, ఉంగుటూరుకు చెందిన సురేష్ కుమార్లను గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ విల్సన్ పేర్కొన్నారు. దర్యా ప్తులో ద్వారకాతిరుమల ఎస్సై టి. సుధీర్ బాబు, భీమడోలు హెడ్ కానిస్టేబుల్ సూరిశెట్టి శ్రీనివాస్, ఎస్కే బాజీ, పీసీ ఎం.వెంకటేశ్వరరావు, హెరీం గార్డు వీజే ప్రకాష్బాబులను అధికారులు అభినందించారు



## షఫీ నాయక్ ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 3 లక్కిరెడ్డిపల్లి మండలం లో టిడిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100రూపాయలకు ఐదు లక్షల ప్రమాద బీమా 2025 26 సంవత్సరాలకు గాను సభ్యత్వ కార్డులను 17వ నంబరు బూతుకు సంబంధించి కార్డులను బూతు ఇంచార్జ్ మరియు రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం డి షఫీ నాయక్ ఆధ్వర్యంలో సిఎం నారా చంద్రబాబునాయుడు కార్యకర్తలకు అండగా చేపట్టిన ఐదు లక్షల ప్రమాద బీమా సభ్యత్వ కార్డులను గౌరవనీయులు రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మాత్యులు మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు 17వ బూతు కార్యకర్తలకు సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేయడం జరిగింది. టీడీపీ మండల తెలుగు యూత్ అధ్యక్షుడు కొలిమి పకీరయ్య, కార్యకర్తలు ఎలమంద రవీంద్ర, బషీర్ అహ్మద్, భోళ్ల చంద్ర, మస్తాన్వలి తదితరులు పాల్గొన్నారు



## సాతూరి వెంకన్నను పరామర్శించిన దళితరత్న మేకల బాబురావు

జనసముద్రం న్యూస్ హన్మకొండ ఏప్రిల్ 3:

హుస్నాబాద్‌నియోజకవర్గము ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాతూరి వెంకన్న మాదిగ ఇటు వలే అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న దళిత రత్న అవార్డు గ్రహీత మాజీ కార్పొరేటర్ మేకల బాబురావు సాతూరి వెంకన్న మాదిగను పరామర్శించారు.



## సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన మెదక్ ఎమ్మెల్యే

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మార్చి 3 మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట లో ఎమ్మెల్యే రోహిత్ రావు రేషన్ బియ్యం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని 26వ రేషన్ షాపు వద్ద గురువారం సన్న బియ్యం పంపిణీ ప్రారంభించి పలువు నిరుపేదలకు బియ్యం అందజేశారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మేరకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే రోహిత్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సన సత్యనారాయణ పట్టణ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, గోపాల్ రెడ్డి, రమేష్ గౌడ్ మెడి గణేష్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మహనీయుల ఉత్సవాల కమిటీ ఏర్పాటు

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మార్చ్ 3 మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట మండల కేంద్రంలో ఈరోజు దళిత సంఘాల ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ ఉత్సాహ కమిటీ చైర్మన్ గా ముక్తిగల రామచందర్ కొకన్వీనర్ గా డప్పు నర్సింలు ప్రధాన కార్యదర్శిగా మన్య బాలస్వామి సభాధ్యక్షులు బందెల సాయిలు ప్రచార కార్యదర్శిగా తొంట దుర్గా పతి పుల్ల గల నరసింహులు, కార్యదర్శిగా కాడి గళ్ళ శంకర్, ఉప్పాలపు లింగం రాజు, బందెల సుధాకర్, సహాయ కార్యదర్శిగా కర్ణ సాయిలు, ముత్తిగల జనార్ధన్, అలావత్ మోహన్, నాయక్ గౌరవ అధ్యక్షులు కాడిగళ్ల మల్లేశం, భూపాల సిద్ధిరాములు, సంఘని సంజీవులు సలహాదారులుగా సిహెచ్ యాదగిరి ముత్యాల శ్రీనివాస్ సడిమెల నారాయణ గౌరవ సలహాదారులు ఉషన్న గారి మురళి టీచర్ పోచయ్య, సత్యనారాయణ,లెక్చరర్ వేణుమాధవ్, సత్యనారాయణ ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



### ఇది నిరుపేదల ఆత్మగౌరవ పథకం

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కేశ మల్ల కృష్ణ

వెల్దండ,ఏప్రిల్,04(జనసముద్రం న్యూస్) ప్రతి పేద కుటుంబం సన్నబియ్యం తినాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం వెల్దండ మండల్ పెద్దాపూర్ గ్రామంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దొడ్డు బియ్యం తినలేక,సన్న బియ్యం కొనలేక,పేద ప్రజలు పలు రకాల ఇబ్బందులు పడ్డారని దీంతో దొడ్డు బియ్యం పక్కదారి పట్టాయని ఆరోపించారు. నాణ్యమైన సన్నబియ్యాన్ని తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సైదమ్మ, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుద్దటి లక్ష్మారెడ్డి,కాటిక రామస్వామి,నెంట శ్రీను,కేశమళ్ళ చెన్నమ్మ, వరికుప్పల తిర్పతమ్మ, ఆంజనేయులు, రాఘవులు ,జంగయ్య, లక్ష్మినారి, వెంకటయ్య, రాములు,కృష్ణయ్య,బాలయ్,సుధాకర్ శ్రీశైలం,మహేష్,ప్రవీణ్,కిరణ్, అరుణ్ కుమార్ ,గ్రామ పంచాయితీ సిబ్బంది,డీలర్స్ కేశమళ్ళ బిక్షపతి, గజ్జె రామస్వామి పాల్గొన్నారు



# ఘనంగా శివాజి వర్ధంతి వేడుకల్.

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్. ఆమనగల్లు మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, శివాజీ యువజన విభాగ అధ్యక్షుడు సుభాష్ అద్వర్యంలో శీవాజీ వర్ధంతి వేడుకలో పాల్గొన్న బీజేపీ, శివాజీ యువజన సభ్యులు నాయకులు పాల్గొనడం జరిగింది.శివాజీ.భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన పేరు. ఈ పేరు వింటే హిందూ మతం పులకించిపోతుంది. మెఘలుల దాడుల నుంచి హిందూమతాన్ని రక్షించిన ఘనత ఆ మరాఠా యోధుడికే దక్కుతుంది. తల్లి సంరక్షణలో బైరంఖాన్ శిక్షణలో రాటుదేలిన శివాజీ తన యుద్ధ తంత్రాలతో బీజపుర, గోల్కొండ సుల్తానులు, మొఘలులకు ముచ్చెమటలు పట్టించిన యోధుడుఛత్రపతి శివాజీ మహరాజ్ అని కోనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాజీ వైస్ చైర్మన్ దుర్గయ్య, నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ చెక్కల లక్ష్మణ్, నాగర్ కర్నూల్ జిల్లా బీజేవైఎం పార్లమెంట్ కో కన్వీనర్ రవిరాథోడ్, వడ్డే రాజు, బైకని అశోక్ యాదవ్, యాదిలాల్, నిరంజన్, శంకర్, ఎర్రోళ్ళ రాజు, పాల్గోన్నారు



## ప్రొఫెసర్ జయశంకర్ ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి ,భువనగిరి మండలంలో తజ్బార్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ గారి బడిబాట కార్యక్రమంను తజ్బార్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తజ్బార్ ముద్దు బిడ్డ, సామాజికవేత్త, బిఆర్ ఎస్ జిల్లా నాయకులు, Dr ర్యాకల శ్రీనివాస్ పాల్గొని బడి ఈడు పిల్లలు అందరూ తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాల కు వెళ్లి విద్య బుద్దులు నేర్చుకొని జీవితం లో ఉన్నత స్థాయి ఎదగాలి చెప్పారు ఈ కార్యక్రమంలో గంజి సందీప్, పండుగ కిరణ్, బొమ్మరపు బాలరాజు, సోమని బాలయ్య, నరసింహ, మహేష్,రాజు, హైమంత్, యాకుబ్, రాము, భాస్కర్,భిక్షపతి, అశోక్,సంజయ్, ఓంకార్,మహేష్,శ్రీనివాస్, సుగుణకర్, లోకేష్, చరణ్, అమీర్,వెంకటేష్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

జనసముద్రం వెంకటాపురం ఏప్రిల్ 3:రాష్ట్ర ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతోనే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. ఆయన మండల కేంద్రంలో గురువారం షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. వెంకటాపురం మండలనికి చెందిన 28 మంది లబ్ధిదారులకు 28 లక్షల 3 వేల 248 రూపాయల విలువగల కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదగా పంపిణి చేశారు.పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం జెఎసి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేద్దాం

### ప్రతి గ్రామం నుండి భారీ ఎత్తున బైక్ ర్యాలీతో కలెక్టర్ కు వినతి

### మహేశ్వరం జేఏసీ చైర్మన్ ఒత్తుల రఘుపతి



జన సముద్రం న్యూస్ మహేశ్వరం ప్రతినిధి: మహేశ్వరం మండల కేంద్రంలోని కర్నాటి మనోహర్ బిల్డింగ్ లోని జెఏసి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉదృతం చేద్దాం అని మహేశ్వరం జేఏసీ చైర్మన్ ఒత్తుల రఘుపతి అలాగే జేఏసీ నాయకులు అన్నారు. మహేశ్వరం మండల కేంద్రం లో మహేశ్వరం జేఏసీ ఆధ్వర్యంలో ఫ్యూచర్ సిటీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న 33 గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని కొద్దిరోజుల నుండి జే ఎ సీ ఆధ్వర్యంలో పోరాటం చేయడం జరుగుతుంది. అందులో భాగంగా గురువారం ఉదయం జే ఎ సి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు. మహేశ్వరం మండలంను ఫ్యూచర్ సిటీలో కలిపే వరకు అన్ని గ్రామాల నుండి ప్రజాప్రతినిధులతో ఉద్యమాల ఉధృతం చేస్తూ ఈనెల 7 తేదీన సోమవారం నాడు కలెక్టర్ వినతి పత్రం అంద చేయడం జరుగుతుంది అలాగే స్థానికంగా అన్ని గ్రామ ప్రజలకు తెలిసే విధంగా ఉద్యమ కార్యాచరణ సోషల్ మీడియా వాట్సాప్ ఫేస్బుక్ ట్విట్టర్ అన్ని వేదికలను ద్వారా కలుపుతూ చేయాలని జె ఎ సి తీర్మానం చేసింది. మహేశ్వరం కలిపితేనే భవిష్యత్తు ఉంటుందని తమ పిల్లల భవిష్యత్తు కోసం కలిపేవరకు పోరాటం చేస్తామని జె ఏసి నాయకులు ముక్తకంఠంతో ప్రకటించారు. అన్ని రాజకీయ పార్టీలు చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. స్థానిక ఇన్చార్జి కేఎల్ఆర్. ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి. ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు అందరూ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని మరోసారి ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ మహేశ్వరం సత్తా ఏంటో చూపించాలని జేఏసీ నాయకులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ సీనియర్ జర్నలిస్టు ఒత్తుల రఘుపతి, జర్నలిస్టు యాదగిరి రెడ్డి . జర్నలిస్ట్ జగన్ రెడ్డి. కడారి జంగయ్య యాదవ్. చంద్రయ్య. అంద్య నాయక్. వర్కుల యాదగిరి గౌడ్. రాజు నాయక్. దత్తు నాయక్. సేవియా. ఉప్పుగడ్డ తండా రాజు నాయక్. కంది రమేష్. పాండు. నరసింహ. వి నరసింహ యాదవ్. జే ఎ సి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భువనగిరి మండలం పలు గ్రామాలలో సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభం



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి భువనగిరి మండలంలో బస్వాపూర్, ముత్తిరెడ్డిగూడెం, గంగసానిపల్లి , జమ్మాపూర్, వాడాయి గూడెం పలు గ్రామాలలో ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగింది. భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం గారు పలు గ్రామాలను సందర్శించి లబ్ధిదారులతో కార్యకర్తలతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం కార్యక్రమాన్ని అమల్లోకి తీసుకురావడం జరిగింది .ప్రతి గ్రామంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారునికి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున రేషన్ కార్డులో ఎంతమంది ఉంటే అంత మందికి సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అదేవిధంగా ఇటీవల రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రానున్న రోజులలో రేషన్ కార్డులు మంజూరు కాగానే వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని ప్రతి కుటుంబంలో ఆకలి చావులు ఉండకూడదని గత ప్రభుత్వాలు అందజేసిన దొడ్డు బియ్యం తినలేక వాటిని దళారులు విక్రయించే వారని ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ధనవంతులకు సమానంగా పేద ప్రజలు కూడా మూడు పూటలా కడుపునిండా తినాలని ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆకలి చావులు లేకుండా చూడాలని దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని గత ప్రభుత్వాలు సన్న బియ్యం పండిస్తే కొనలేని స్థితిలో ఉండేదని నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సన్న బియ్యం పంటలను వృద్ధిలోకి తీసుకురావాలని అట్టి బియ్యాన్ని పేదలకు రేషన్ ద్వారా అందించాలని సన్న బియ్యం పండించిన రైతులకు 500 రూపాయలు బోనస్ కూడా ప్రకటించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారంటీల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ ఎన్నికల మేనిఫెస్టోలో లేని సన్నబియ్యం కార్యక్రమాన్ని కూడా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఇట్టి పథకాన్ని అమలు చేయడం ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి మరియు మచ్చ నరసింహ భువనగిరి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, కోట మహేందర్ ,చిన్నబత్తిని లుదయ భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చిన్నబత్తిని స్వరూప రాణి వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ పాండు, మెరుగు స్వామి ,భోగిని నగేష్ ,శెట్టి సుమన్ ,పాము శెట్టి సుధాకర్, మోత్కుపల్లి మధు చిక్కుల పాండు అన్నంపట్ల బాలస్వామి మచ్చ నవీన్ కొండ అబ్బయ్య రాగుల రాజు జక్కుల స్వామి భానూరి ఆంజనేయులు రెడ్డబోయిన స్వామి ఆనందు నీల పోసెట్టి శెట్టి యాదగిరి చుక్కల సత్యనారాయణ ఆంటోనీ పాల్గొన్నారు.



### రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలనలో రేషన్ షాపులో సన్న బియ్యంపంపిణీ ...మాజీ మార్కెట్ చైర్మన్ అండ్ మాజీ మున్సిపల్ చైర్మన్ లు..

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి ,

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలనలో భాగంగా చేపట్టిన రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని ఈరోజు భువనగిరి పట్టణంలో మునిసిపాలిటీలు పలు వార్డు ఎల్బీనగర్, వంజరివాడ, ఇందిరా నగర్ 9వ ,23వ, 24వ వార్డులలో సన్న బియ్యం, ప్రారంభించారు.దేశంలో ఏ రాష్ట్ర%శీ% లో లేని విధంగా మన రాష్ట్ర%శీ%లో పేదలకు సన్న బియ్యం పంపిణి చేస్తున్న సందర్బంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి , సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ రెడ్డి గారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పొత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్ , పోతంశెట్టి వెంకటేశ్వర్లు ,అధ్యక్షుడు కూర వెంకటేష్ , సీనియర్ నాయకులు బెండ లాల్ రాజ్, మహిళలు నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.



# ముందస్తు అరెస్టులు ఉద్యమాన్ని ఆపలేవు

వెల్దండ,ఏప్రిల్,04(జనసముద్రం న్యూస్)

ప్రజాపాలనలో ముందస్తు అరెస్టులు దేనికి సంకేతం అని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ కల్వకుర్తి నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్,అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూహైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ HCU భూములను కాపాడేందుకు పోరాడు తున్న విద్యార్థులను వెల్దండ పోలీస్ లు ముందస్తుగా అరెస్టు చేయడం దేనికి సంకేతం అని వారు మండిపడ్డారు ఇది విద్యార్థి హక్కులపై దాడికిఅధికార దుర్వినియోగం అన్నారు క్యాంపస్‌లో 400 ఎకరాల భూమిని ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు శాంతి యుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉంది అధికారబలంతో,అక్రమ అరెస్టులతో,ప్రకృతిని నాశనం చేయాలని చూస్తే ఊరుకునే పరిస్థితిలేద న్నారు విద్యార్థులపై దమనకాండ ఆపాలి %ఎజఖ% భూములను కాపాడాలి విద్యార్థుల గొంతును నొక్కాలని చూస్తే, తెలంగాణలో ఆత్మగౌరవ ఉద్యమం మరింత మిన్నంటు తుందని వారు అన్నారు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువత ఏకమై ప్రభుత్వంపై ప్రతిఘటన తప్పదు అని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు,ఏబీవీపీ నాయకుల అరెస్టు అనంతరం వెల్దండ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగిందన్నారు.



## షేక్ బాషా మరణించిన వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ర్యాకల శ్రీనివాస్

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి –

బోనగిరి మండలంలోని తజ్బార్ గ్రామంకు చెందిన షేక్ బాషా అనారోగ్యంతో ఇటీవల మరణించిగా ఆ విషయం తీసుకున్నా మన తజ్బార్ ముద్దు బిడ్డ, సామాజికవేత్త, బిఆర్ ఎస్ జిల్లా నాయకులు, Dr ర్యాకల శ్రీనివాస్ గారు వారి కుటుంబ సభ్యులు ఓదార్చి , వారికి 5000 రూపాల ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గంజి సందీప్, పండుగ కిరణ్,బొమ్మరపు బాలరాజు, సోమని బాలయ్య, నరసింహ, మహేష్,రాజు, హైమంత్, యాకుబ్, రాము, భాస్కర్,భిక్షపతి, అశోక్,సంజయ్, ఓంకార్,మహేష్,శ్రీనివాస్, సుగుణకర్, లోకేష్, చరణ్,అమీర్,వెంకటేష్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు





## శ్రీరామనవమి వేడుకను ఘనంగా జరుపుకోవాలని

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 4

కూకట్పల్లి రామాలయంలో శ్రీరామనవమి ఏర్పాట్లుకు సంబంధించి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో మరియు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ఎక్కడికి అక్కడ సూచి బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలకు ముందే తెలిపే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని.. ట్రాఫిక్ పోలీసులకు మరియు శాంతిభద్రతల విభాగం అధికారులకు తెలిపారు. అలాగే శానిటేషన్ విషయంలో మరియు వేసవి తాపం పెరిగిన కారణంగా మంచినీరు ప్రతి ఒక్కరికి అందేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే నాలుగవ తేదీ నుంచి ఆలయాన్ని విద్యుత్ దీప అలంకరణతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని తగిన ఏర్పాట్లు చేయాలని ఆలయ ఈవో ,చైర్మన్ లకు సూచించడం జరిగింది.. వచ్చిన భక్తులకు భోజన ఏర్పాట్లు ..ప్రసాదం అందేలా... అలాగే ఎంతమంది వచ్చినా ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు ...436 ఏళ్ల చరిత్ర గల ఈ కూకట్పల్లి రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడును అని భక్తులందరూ కూడా ఈ వేడుకలకు విచ్చేసి ఆ సీతారామ చంద్రుల కృపకు పాత్రులు కాగలరని కోరారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మాధవరం రోజా దేవి రంగారావు, మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు , పగుడాల బాబురావు ,చైర్మన్ తులసిరావు ఆలయ ఈవో ఆంజనేయులు ..ఆలయ స్తపతి వల్లి నాయకం.. కూకట్పల్లి శివాలయం మాజీ చైర్మన్ సూర్యారావు.. ఆలయ సిబ్బంది మరియు శానిటేషన్ శాంతిభద్రతలు.. ట్రాఫిక్, జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం,04,ఏప్రిల్,2025

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో జరుగుతున్న విధ్వంసాన్ని ఆపాలి



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలతో సమావేశం గురువారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు విస్తృతంగా తీసుకువెళ్లాలని.. నేడు జరుగుతున్న విధ్వంసాన్ని ముఖ్యంగా శేర్లింగంపల్లి లో హెచ్ సి యు లో జరుగుతున్న విధ్వంసం ప్రజలకు వివరించాలని సూచించారు. ముఖ్యంగా ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఇప్పటికే ప్రజలు గమనిస్తున్నారని ..నాడు కెసిఆర్ ప్రకృతిని కాపాడుతూ హరితహారం పేరుతో చెట్లు నాటి జీవరాశులకు ,భవిష్యత్ తరాలకు ప్రాణాధారమైన ఆక్సిజన్ శాతాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా.. చెరువులు, కుంటలు ప్రాజెక్టులతో జలకళతో తెలంగాణ రాష్ట్రం పరిపూర్ణంగా ఉండేదని.. కానీ నేడు ఆ పరిస్థితి కానరావడం లేదని ఎక్కడ చూసినా ఎండిన చెరువులు ..కుంటలు, అభివృద్ధి పేరుతో చెట్లు నరకడం వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని... ఇవన్నీ కూడా ప్రజలకు తెలియ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా రాబోయే రోజుల్లో అధికారంలోకి వస్తుందని ప్రతీ కార్యకర్తను కూడా పార్టీ గుర్తుపెట్టుకుని వారి అభివృద్ధికి కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.. ఈ నెల 27వ తేదీన జరుగు ప్లీనరీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి డివిజన్ టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు..కూకట్పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ .. మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు..నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు..గోపరాజు శ్రీనివాస్ రావు కలిదిండి రోజా. కిరణ్ యాదవ్,శ్రీనివాస్..సయ్యద్.మారబోయినరవియాదవ్..శ్రీ కాంత్ సాయి మిద్దెల మల్లారెడ్డి. ఆర్ కే గౌడ్.. తిరుమలేష్ .. శ్రీనివాస్ గౌడ్ సలీం పాషా..బాబు మియా శ్రీకాంత్పండరిశ్రీకాంత్కార్యకర్తలుతదితరులుపాల్గొన్నారు

# ప్లాస్టిక్ నివారించి పర్యావరణాని కాపాడండి

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి రాష్ట్ర కో – ఆర్డినేటర్ వరలక్ష్మీ గారి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి కేంద్రంలో న్యూ రాం నగర్ కాలనీలోని సుమారు 30 మంది sc, st, bc, మైనారిటీ మహిళలకి, 3 నెలలు కేంద్ర ప్రభుత్వము సహకారంతో ఉచిత జ్యూట్ బ్యాగ్ శిక్షణ ఇచ్చినారు. ఈ శిక్షణలో పాల్గొన మహిళలకు ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. మొదటగా గౌరవ శ్రీ పిడమర్తి రవి గారు sc – corporation మాజీ చైర్మన్ మరియు దండోరా ఉద్యమ సైనికులు చిలకమారి గణేష్ మాదిగ మాజీ కౌన్సిలర్ బొర్రా రాకేశ్, రత్నాపురం బలరాం, డా. మల్లేష్ గార్ల చేతుల మీదుగా/ ద్వారా శిక్షణ పొందిన మహిళలకు పత్రాలు ఇచ్చారు. వారు మాట్లాడుతూ భువనగిరి జిల్లాలో ప్లాస్టిక్ నిర్వరించి పర్యావరణిని కాపాడాలని కోరుతూ ఇలాంటి శిక్షణల కోసం మా వంతు





సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పొందాలని కోరారు.
ఈ కార్యక్రమంలో చిలకమారి లక్ష్మీ, సల్ల రేణుక, గొంగటి పరమేశ్వరి, భూషపక వెన్నెల, బర్రె ప్రమీల, శిరీష, అసుల వనజ, నల్గొండ విజయ, ఇటుకల పుష్ప, రావుల సింధుజ, గుడిగాని మౌనిక, తాడేం రజిత, పి. వనిత, బొర్రా రేణుక, ఆర్. విజయలక్ష్మీ, జీ. బాలమణి, ఎ. జ్యోతి, మానస, ప్రియాంక, భవాని తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగం సాయుధ పోరాట వీరుడు
## దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఘనంగా నివాళులు:డాక్టర్ ర్యాకలశ్రీనివాస్



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
భువనగిరి మండలంలోని తజ్బార్ గ్రామంలో దొడ్డి కోమరయ్య గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తజ్బార్ ముద్దు బిడ్డ, సామాజికవేత్త, బిఆర్ ఎస్ జిల్లా నాయకులు, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కోమరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు ,అలానే తెలంగాణ రైతాంగ పోరులో కోమరయ్య గారి పోరాటం వారి పోరాటంను గుర్తు చేస్తూ కొమురయ్య గారిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి తెలియజేశారు ఈ కార్యక్రమంలో గంజి సందీప్, పండుగ కిరణ్,బొమ్మరపు బాలరాజు, సోమని బాలయ్య, ర్యాకలనరసింహ, బిట్కూరి మహేష్, గుల్లని రాజు, ఎస్.కె హేమత్, ఎస్ కే యాకూబ్, బిట్కూరి రాము డి భాస్కర్, బిట్కూరి బిక్షపతి, గుల్లని అశోక్, గుల్లని సంజయ్, గుల్లని మల్లేష్, సోమన మహేష్ ,కోట శ్రీనివాస్ గుండ్లపల్లి సుగుణాకర్ బిట్కూరి లోకేష్ చరణ్ ఎస్ కే అమీర్ ఎడ్ల వెంకటేష్ ఎస్.కె మహబూబ్ ,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆదాయాన్ని లూటీ చేసి, అన్ని వర్గాల ప్రజలను రోడ్డున పడేశారు

**కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే భూములు గుంజుకోవడం.... ప్రాజెక్టులను ఆపేయడం**
**- కె సిఆర్ జిడిపి పెంచితే...రేవంత్ రెడ్డి గుండాయిజన్ని పెంచారు**
**- అమ్ముడు తప్ప... అభివృద్ధి లేదు**
**- కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్**
**- కడ్తాల్ లో దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి హరీష్ రావు**
**- పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఫుట్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



వెల్దండ,ఏప్రిల్,04(జనసముద్రం న్యూస్) కాంగ్రెస్ప్రభుత్వంఅంటేనేభూములనుగుంజుకోవడం , ప్రాజెక్టులను నిలిపివేయడం, పేద ప్రజల సొమ్మును దోచుకోవడం అని మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.
గాంధీ శాంతియుత మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించినట్లు, కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించారని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆధారంగా తెలంగాణ రాష్ట్రం వచ్చిందని చెప్పారు. అందుకే కేసీఆర్ 125 అడుగుల అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసారని పేర్కొన్నారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టారని, సేవాలాల్ మహరాజ్ ను ఎవ్వరూ పట్టించుకోలేదని, ఎస్టీల గురించి ఆలోచించలేదని, కేసీఆర్ గారు సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ, ఏకైక నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. ఎస్టీ పిల్లలు చదువుకోవడానికి పది శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ ది అని, బంజారాహిల్స్ లో బంజారాభవన్ కట్టి ఆత్మగౌరవం పెంచింది కేసీఆర్ అని, తండాలను గ్రామ పంచాయతీలు చేసి మా తండాలో మా రాజ్యం నినాదాన్ని నిజం చేసిందని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ ఇంటింటికి నల్లా పెట్టి స్వచ్ఛమైన నీరు అందించి తెలంగాణ మహిళల ఆత్మ గౌరవాన్ని పెంచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చి, మాయ చేసి అధికారంలోకి వచ్చిందని, ఏడాదిన్నర రేవంత్ పాలన చూస్తే అంతా సగం సగంఆగం ఆగం మాదిరిగా ఉందని దుయ్యబట్టారు. ఒక్క పథకం అమలు కాలేదు, ఏది ప్రజలకు అందలేదు, అసెంబ్లీ బయట అబద్దాలు, అసెంబ్లీలో లోపల అబద్దాలు చెప్పిన రేవంత్ రెడ్డి, రుణమాఫీ ఏమైందని అడిగితే దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పాడని దుయ్యబట్టారు. రేవంతు ఓట్టు నుంచి గండి మైసమ్మ మాత్రం తప్పించుకునారు అని చమత్కరించారు. రేవంత్ మాటలు నమ్మిన రైతులు రెండు లక్షల రుణం తెచ్చుకొని మాఫీ కాకపోవడంతో మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లమల్ల అడవుల నుంచి వచ్చినోడివి అయితే నీ నిజాయితీ ఏమైందని, పాలమూరు బిడ్డవు అయితేనీ పౌరుషంఎక్కడికి పోయిందని, వానాకాలం రైతు బంధు 8వేలు ఎగ్గొట్టటడం తో పాటు యాసంగిలో నాలుగు వేల కోట్లు ఎగ్గొటిండని తీవ్రస్థాయిలో ఆరోపించారు. కరోనా వచ్చినా కూడా కేసీఆర్ రైతు బంధు ఆపలేదనే విషయం రాష్ట్ర రైతులకు తెలుసని, నెలా నెలా పింఛన్ ఆపలేదని అన్నారు. కేసీఆర్ జిడిపి పెంచితే, రేవంత్ గుండాయిజం పెంచి పోషిస్తున్నాడని, కేసీఆర్ తలసరి ఆదాయం పెంచితే, ఆయన కుటుంబ ఆదాయం పెంచెందుకు ఆసక్తి చూప్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆదాయాన్ని లూటీ చేసి, అన్ని వర్గాల ప్రజలను రోడ్డున పడేశారని అన్నారు. శ్రీశైలం హైవే ఉండగా మహేశ్వరం కల్వకుర్తి నియోజకవర్గాలలో రోడ్డు విస్తరణ పేరుతో వేలాది మంది రైతుల భూములను కొల్లగొట్టడం దేనికి నిదర్శనం అని మండిపడ్డారు.
పేద ప్రజల శ్రేయస్సు కోసం మిషన్ భగీరథ, కెసిఆర్ కిట్లు, ఆసరా పింఛన్లు, దళిత బంధు, బీసీ బందు వంటి పథకాలతో పాటు రైతుల శ్రేయస్సు కోసం రైతుబంధు, రైతు బీమా, మిషన్ కాకతీయ వంటి అత్యంత గొప్ప పథకాలను ప్రారంభించిన ఘనుడు కేసీఆర్ అని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్ర మహిళలకు గౌరవం లేకుండా పోయిందని, పండగ పూట ఓ బతుకమ్మ చీర కూడా ఇవ్వలేని దినస్థితికి చేరుతుందని మండిపడ్డారు. ఆడపరచుకు ఓ చీర ఇవ్వలేని సీఎం కోటీశ్వరులను ఎలా చేస్తారని ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో పర్యావరణాన్ని విచ్ఛిన్నం చేసేందుకు రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ప్రయత్నిస్తున్నారని, యూనివర్సిటీల భూములను ప్రవేట్ వ్యక్తులకు కట్టబెట్టి డబ్బులను దండుకునేందుకు కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ పాలమూరు బిడ్డగా రైతులకు న్యాయం చేయవలసింది పోయి, వాళ్ల భూములనే కొల్లగొట్టడం సరికాదని హితవు పలికారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం తో పాటు అన్ని రకాల వ్యాపారాలు ముందుకు సాగడం లేదని, వ్యాపారులను మనోధైర్యంతో ముందుకు నడిపే సత్తా సీఎం రేవంత్ రెడ్డి లేదని చెప్పారు. మూసి ప్రక్షాళన, హైడ్రా పేరుతో పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసారే తప్ప, వారి బాగు కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని, రాష్ట్రంలో రౌడీయిజం పెరిగిపోయి పేద ప్రజలు భయంతో బతుకుతున్నారని ఆవేద వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఉప్పల వెంకటేష్,మాజీ జడ్పిటిసిలు ఎంపిపిలు, మాజీ సర్పంచులు, నాయకులు,కార్యకర్తలు సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకటపాపయ్య నగర్లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 4
124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ లో డ్రైనేజ్ మరియు రోడ్లకు సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ వెంకటపాపయ్య నగర్లో ఏ.ఇ శ్రావణి మరియు కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించడం జరిగింది.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ
వెంకటపాపయ్య నగర్ కాలనీలో కొంతమేర డ్రైనేజీ లైన్ మరియు డ్రైనేజీ లైన్ పూర్తయిన సీసీ రోడ్లకు ప్యాచ్ వర్క్ పనులు పూర్తిచేయవలసి ఉంది కాబట్టి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో పనులు పూర్తిచేస్తామని కాలనీ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, జూపల్లి జనార్దన్ రావు, దేవేందర్ రావు, నరసింహులు, జీవన్ రెడ్డి, విక్కీ, ఎల్లయ్య, వెంకటస్వామి గౌడ్, అశోక్, వెంకట్ రెడ్డి, అంకంరావు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పోరాడుతాం రఘునందన్‌రావు



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 4
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పోరాడుతాం రఘునందన్‌రావు
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం తాము కూడా పోరాడుతామని గురువారం నాడు బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడారు. హెచ్‌సీయూ భూముల విషయంలో విద్యార్థులకు బీజేపీ అండగా ఉంటుందని చెప్పారు. హెచ్ సి యు విద్యార్థుల పోరాటానికి ఫలితంగా కోర్టు తీర్పు వెలువరించిందని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నడుచుకోవాలని సూచించారు.

# భారతదేశంలో ఉచిత సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ

**- అన్ని వర్గాలకు మేలు చేసే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేస్తుంది**
**-టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్**



యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.03)జనసముద్రం న్యూస్
భువనగిరిపట్టణంలోరాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేద ప్రజలకి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు 35వ,18వ వార్డు ఆర్.బి నగర్ రేషన్ షాప్ దగ్గర సన్న బియ్యం పంపిణీ చేసిన టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఈ పథకం ప్రవేశ పెట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.ప్రస్తుతం దొడ్డు బియ్యం సరఫరా చేయబడుతున్నాయని కానీ దానిని తినకుండా కిలో రూ.10కి రైస్ మిల్లర్లకు అమ్ముతున్నారు.రైస్ మిల్లర్లు బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి కిలో రూ.50కి అమ్మి కోట్లు సంపాదిస్తున్నారని అన్నారు.
అందుకే ప్రభుత్వం సన్న బియ్యం అందించాలని నిర్ణయించిందని అన్నారు.ఈ ప్రభుత్వం మహిళలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందని,ఉచిత బస్సు,గ్రుహ జ్యోతి,ఇందిరమ్మ ఇండ్ల పథకాలతో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.త్వరలో ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డు అందజేస్తామని అన్నారు.
అదేవిదంగా యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా జీవనోపాధి కల్పిస్తామని అన్నారు.అన్ని వర్గాలకు మేలు చేసే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేస్తుందని అన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని అన్నారు.అయిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అన్ని పథకాలను అందజేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్,హేమలత జగన్,జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఎడమ ప్రవీణ్,పీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీఉద్దీన్,గౌరీ (తహర్),కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ నజీర్,మహమ్మద్ హమీద్,చాంద్ భాయి,కూర శివకుమార్,పూకల యాదగిరి,యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్,మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ముల్తానిషా ముత్తు,మహిళా నాయకురాలు వరాలమ్మ,మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# అందరికీ ఆదర్శనీయుడు దొడ్డి కొమరయ్య

**- మహేశ్వరంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకల్లో పాల్గొన్న**
**- మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



జనసముద్రం న్యూస్, మహేశ్వరం ప్రతినిధి
అందరికీ ఆదర్శనీయుడు దొడ్డి కొమరయ్య అని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కురుమా సంఘం అధ్యక్షుడు పోల్కం బాలయ్య కురుమ ఆధ్వర్యంలో మహేశ్వరం దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రం దొడ్డి కొమరయ్య జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. రెడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భాగంగా కొందరు చేతిలో ఉన్న వేలాది ఎకరాల భూమిని వారి చేతిలో నుంచి విముక్తి కల్పించి పేదలకు పంచిన పోరాట యోధులు దొడ్డి కొమరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు పోల్కం బాలయ్య, రాష్ట్ర ఉప అధ్యక్షులు సదానందం కురుమ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దశరథ, పెంటల రాయప్ప, గుత్తి పాండు కురుమ, కండే వెంకటేష్ కురుమ, పోతర్ల అంబయ్య యాదవ్, కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్,పడాల భాస్కర్ కురుమ, గుత్తి సురేష్ కురుమ, మిద్దింటి యాదరిరి కురుమ, మిద్దింటి బాలరాజ్ కురుమ, కృష్ణయ్య, పోల్కం రవి కురుమ, కురుమ సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.03)జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం గూడూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి పేదలకు రేషన్ షాపులలోఉచితసన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో గూడూరు మాజీ సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూర శ్రీనివాస్ గౌడ్,యువజన అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి,ముష్కే జైపాల్ రెడ్డి,గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జారిపోతుల బాలయ్య,ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బింగి శ్రీనివాస్,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఇసారపు కృష్ణ,కాంగ్రెస్ నాయకులు జేరిపోతుల బాలయ్య,గొట్టమొక్కుల ఆంజనేయులు చారి,ఈసారపు రవి,బింగి రమేష్,మరియు గూడూరు రేషన్ డీలర్స్ జేరిపోతుల జ్యోతి,శివకోటి ప్రభాకర్ చారి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాంబినో పరిశ్రమ యజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత రాగి జావా,మజ్జిగ,రక్షిత మంచినీరు పంపిణీ
## - ప్రారంభించిన బీబీనగర్ సీఐ ప్రభాకర్ రెడ్డి





యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.03)జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బాంబినో పరిశ్రమ యాజమాన్యం ఆధ్వర్యంలో రాగి జావా మరియు రక్షిత మంచినీరు,మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ ప్రభాకర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు.బీబీనగర్ మండల పట్టణ ప్రజలు నాయకులు పాల్గొని బాంబినో యాజమాన్యం 1984 నుండి నిరంతరంగా మేడం కిషన్ రావు ఆధ్వర్యంలో మంచినీటి సరఫరా,ఫ్లోరైడ్ రహితతాగునీరు బీబీనగర్ ప్రజలకు అందించడానికి నిర్విరామంగా రేయింబవళ్లు సరఫరా చేశారు అని కొనియాడారు.వారి యొక్క సేవలను గుర్తిస్తూ సుబ్రహ్మణ్యం గత 20 సంవత్సరాలుగా ఎడతెరిపి లేకుండా ఎండవేడికి తట్టుకునే విధంగా చలవ చేసేటువంటి ఆరోగ్యకరమైన రాగి జావా అంబలి చిరు ధాన్యాలతో కలిపి ఆరోగ్యకరమైన ఆహారం ప్రతి దినం 2000 మందికి తగ్గకుండా ఉచితంగా పంపిణీ చేస్తున్నారని బాంబినో యాజమాన్యం సేవలను కొనియాడారు.కుల మతాలకు అతీతంగా లక్ష్మీనరసింహస్వామి అఖండ జ్యోతి మరియు శ్రీరామనవమి ఇంకా చాలా తెలుగు పండుగలకు బాంబినో వారి సేమియాలు పంపిణీ చేస్తూ అదే విధంగా రంజాన్,క్రిస్మస్ పర్వదినాలకు కూడా బాంబినో తరపున సేవలు అందిస్తూ ప్రజాసేవ కార్యక్రమాలలో బాంబినో యాజమాన్యం వారు ముందు నడుస్తున్నారని,మహిళలకు,నిరుద్యోగులకు ఉద్యోగఅవకాశాలుకూడా స్థానికులకు కల్పిస్తున్నారని బాంబినోయాజమాన్యంవారిసేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ శాస్త్రి,ఎండి రఫీ,సీనియర్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మరియు హెచ్ఆర్ చంద్రమోహన్,స్థానిక నాయకులు లింగారెడ్డి అస్గర్ అలీ,సోమారపు చంద్రయ్య,బెండ ప్రవీణ్,రోడ్డ శ్రీను,పోట్ట వెంకటేష్,ఆవుల రాజారం, కాసుల రాములు,లక్ష్మారెడ్డి,పంజాల మహేష్,రఘు తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ జై బాబు అని నినాదంతో ప్రజలకు వెళ్దాం.
## జై భీమ్ జై బాబు అభియాన్ పాదయాత్ర కు పోస్టర్ ఆవిష్కరణ..

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మండల కోఆర్డినేటర్ టౌన్ కోఆర్డినేటర్ 15 మంది నియమించినారు డిసిసి అధ్యక్షులు ఆడెం సంజీవరెడ్డి.మండల అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు సమావేశండిసిసి అధ్యక్షులు ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో రహదారి బంగ్లాలో సమావేశం జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆడం సంజీవరెడ్డి మరియు భువనగిరి అసెంబ్లీ ఆలేర అసెంబ్లీ కోఆర్డినేటర్ సంధ్య రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మండల టౌన్ ప్రెసిడెంట్లు కోఆర్డినేటర్స్ నాయకులు తో మీటింగ్ ఏర్పాటు చేయనైనది తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాలతో రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్నియమించినభువనగిరిఅసెంబ్లీఆలేరుఅసెంబ్లీరాష్ట్ర కోఆర్డినేటర్ సంధ్యా రెడ్డి మాట్లాడుతూ మండల కోఆర్డినేటర్స్ టౌన్ కోఆర్డినేటర్ మండల అధ్యక్షులు అభియాన్ పాదయాత్ర విజయవంతం చేయాలిఎమ్మెల్యేలు ప్రభుత్వ విప్పు బిర్లా ఐలయ్య కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో పాదయాత్ర విజయవంతం చేయాలని ప్రతి గ్రామంలో మండలాల్లోప్రతి మండలం టౌన్ వార్డులు గ్రామ పట్టణాలలో జై బాపూ జై భీమ్ ఈ సంవిధాన నినాదాలతో జిల్లావ్యాప్తంగా సంవత్సరం పాటు ప్రతి గ్రామంలో మండలంలో జై భీమ్ నినాదంతో ప్రజలు మమేకంతో ముందుకెళ్తాం కాంగ్రెస్ పార్టీ చరిత్రతో ప్రతిష్టపరుస్తాంరోజుకు రెండు గ్రామాలుగానే వార్డులు గాని పాదయాత్ర జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాలతో ప్రజలతో కార్యకర్తలతో మమేకమై సమస్యలు తెలుసుకొని మన రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు తీసుకెళ్లి అలాగే బీసీ రిజర్వేషన్ 42% అసెంబ్లీలో తీర్మానం చేసిన సందర్భంగా ఎస్సీ వర్గీకరణ చేసిన సందర్భంగా ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతం చేయాలని కోరిన రూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో

విపత్కర పరిస్థితిలో ఎదుర్కొంటుంది గత పది సంవత్సరాలు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య పాలన సాగిస్తుంది. దేశ ప్రజలకు సమాన హక్కులు సమన్యాయం




కల్పించాల్సిన పాలకుల రాజ్యాంగ ఇచ్చిన స్వేచ్ఛ కాలరాస్తూ నేటి బిజెపి పాలకులు తీరు తీవ్రంగా ఆక్షేపనీయంగా ఉంది రాజ్యాంగం ఇచ్చిన మాత స్వేచ్ఛను కాలరాస్తూ కట్టుబొట్టు తిండి పూజ అన్నిటిపై ఆకాంక్షలు పెడుతూ ప్రజా హక్కులకు భంగం కలిగిస్తున్నారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకుందాం బాధ్యత ప్రతి భారతీయునిపై ఉన్నది. అందుకే మన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం మనకు అహింస శాంతి సిద్ధాంతాలనుఅలవర్చినమహాత్మునిస్మరించుకుందాం రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడలేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించాల్సిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాలతో ఉద్దేశం.

ప్రతిజ్ఞ కార్యక్రమం కూడా ఉన్నది. భారతీయులైన మేము రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైంది గా ప్రపంచంలో గొప్ప రాజ్యాంగంగా భావిస్తాం మాకు సర్వ బహుమత లౌకిక ప్రజాస్వామ్యం గణతంత్ర రాజ్యాంగాన్ని నిర్మించుకుని దానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన బావ ప్రకటన అంతస్తులోనూ అవకాశంలోనూ సమానత్వాన్ని కల్పించడానికి కులమత ప్రాంత వర్ణ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన బేధాలు లేకుండా అందరికీ సమాన హక్కుల బాధ్యతలు రాజ్యాంగాన్ని కల్పించింది. ఇటీవల పరిణామాల రాజ్యాంగ స్ఫూర్తి నీ దెబ్బతీస్తున్న ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ సమాజంలో అశాంతి నెలకొల్పుతున్నాయి విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మునుగడ కోసం విదేశీయులను రెచ్చగొడుతున్నాయి. ఇలాంటి తరుణంలో శాంతి ఆ హింస లను మూల సూత్రంగా మనకు బోధించిన మహాత్ముని స్ఫూర్తి గా మనుషులంతా ఒకటే రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అమలుపరుస్తూ మన గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో హర్నిశలు కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నాను. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ డిసిసి అధ్యక్షులు ఆడం సంజీవరెడ్డి గారికి సన్మానం అలాగే రాష్ట్ర పిసిసి కోఆర్డినేటర్ సంధ్య రెడ్డి గారికి స్వాగతం పలికినం ఈ కార్యక్రమ భువనగిరి మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి బోనగిరి టౌన్ అధ్యక్షులు కూర వెంకటేష్ పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు బర్రె జాంగిర్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మండల అధ్యక్షులు కావున అధ్యక్షులు డిసిసి అధ్యక్షులు మండల టౌన్ కోఆర్డినేటర్స్ గా నియమించినారు భువనగిరి పట్టణ కోఆర్డినేటర్ గా కవిత గౌడ్ ఆలేర్ పట్టణ కోఆర్డినేటర్ గా పిట్టల బాలరాజు మండల కోఆర్డినేటర్ బోనగిరి భరత్ గౌడ్ బొమ్మలరామారం కోఆర్డినేటర్ గా వెంకట్ నాయక్ యాదగిరిగుట్ట టౌన్ కోఆర్డినేటర్ గా బి శ్రీనివాస్ మండల్ యాదగిరిగుట్ట చిక్క స్వామి ఆలేరు మండల్ జక్కజంగారెడ్డి రాజపేట్ వి వెంకటేష్ ఆత్మకూర్ గూడూరు నిఖిల్ గుండాల తోట శ్రీనివాస్ తుర్కపల్లి కె సాయి బీబీనగర్ మండల్ సాగర్ రెడ్డి వలిగొండ మండలం పి నారాయణ పోచంపల్లి కే శ్రీనివాస్ వారందరికీ కోఆర్డినేటర్ బాధ్యతలు ఇచ్చినారు ఈ కార్యక్రమానికి చేసిన నాయకులందరికీ పేరుపేరునా ధన్యవాదములు.

# ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం





యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.03) జనసముద్రం న్యూస్ వలిగొండలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా అందజేస్తున్న ఉచిత సన్న బియ్యం పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలో ఈ పథకం ప్రవేశ పెట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.ప్రస్తుతం దొడ్డ బియ్యం సరఫరా చేయబడుతున్నాయని కానీ దానిని తినకుండా కిలో రూ.10కి రైస్ మిల్లర్లకు అమ్ముతున్నారు.రైస్ మిల్లర్లు బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి కిలో రూ.50కి అమ్మి కోట్లు సంపాదిస్తున్నారు అన్నారు, అందుకే ప్రభుత్వం సన్న బియ్యం అందించాలని నిర్ణయించిందని అన్నారు.ఈ ప్రభుత్వం మహిళలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందని ఉచిత బస్సు,గృహ జ్యోతి,ఇందిరమ్మ ఇండ్ల పథకాలతో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. త్వరలోఇందిరమ్మఇండ్లు,రేషన్ కార్డు అందజేస్తామని అన్నారు. అదేవిదంగా యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా జీవనోపాధి కల్పిస్తామని అన్నారు.అన్ని వర్గాలకు మేలు చేసే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేస్తుందని అన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని అన్నారు.అయిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అన్ని పథకాలను అందజేస్తున్నారని అన్నారు.నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపీడీవో

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం
ఏప్రిల్ 3 మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి తాండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీవో దామోదర్ పరిశీలించారు. మిర్జాపల్లి తాండ గ్రామంలో 24 ఇందిరామ్మ ఇండ్లు మంజూరు కాగా ఇవాళ ఇందిరమ్మ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం
## ప్రారంభించిన భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి




జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ దుకాణాల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని గురువారం రోజు వడపర్తి , బి.యన్ తిమ్మాపురం , అనిజిపురం , నందనం గ్రామలలో మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్ర%శ%లో సంపన్నులకు సామన్యులకు సమానంగా ఉచిత సన్న బియ్యం పంపిణి చేస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి , భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి , జిల్లా మంత్రి , కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , కుంభం అనిల్ కుమార్ రెడ్డికి , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి , మండల కార్యదర్శి ఉడుత ధనకోటి యాదవ్ , మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ షానూర్ బాబా , గ్రామ శాఖ అధ్యక్షుడు జిన్న సత్తయ్య , యూత్ అధ్యక్షుడు ఉచ్చంతల రాజు , మాజీ వార్డ్ మెంబర్ ఎర్ర మహేష్ , మాజీ ఉపాధ్యక్షుడు ముడుగుల ఆనందం , సంకూర్ శ్రీకాంత్ , శ్రీరాములు , జూపల్లి ఉమేష్ , సత్తయ్య , తిమ్మాపురం మాజీ సర్పంచ్ పిన్నం లత రాజు , జిన్న మల్లేష్ , రావుల నందు , అనాజిపురం బోల్లేపల్లి అశోక్ , ఉప సర్పంచ్ మైలరాం వెంకటేష్ , ఎదునూరి ప్రేమలత మల్లేష్ , నందనం మాజీ ఎంపిటిసి మట్ట శంకర్ బాబు , గ్రామ శాఖ అధ్యక్షుడు కొండపురం చంద్రమౌళి , మాజీ సర్పంచ్ సత్యనారాయణ , యుత్ అధ్యక్షుడు మట్ట బాలరాజు , ములుగు లక్ష్మయ్య ఆయ గ్రామల అధికారులు మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ షాపుల్లో ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం
## -ప్రారంభించిన పొట్టోల శ్యామ్ గౌడ్,సురకంటి సత్తిరెడ్డి




యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.03)జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలంలోని రాఘవాపురం,రహీంఖాన్ గూడ,జంపల్లి,గుర్రాలదండి,పెద్దపలుగు తాండా, అన్నంపట్ల గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రతి పేదవాని కడుపు నింపాలనే ఆలోచనతో పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి ఆదేశాలమేరకు ఆయా గ్రామాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ మరియు మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి.

ఈ కార్యక్రమంలో మండల ఆర్.ఐ ప్రియాంక,ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు,పెద్దలు,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు,నాయకులు పాల్గొన్నారు.

# పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి



జనసముద్రం వెంకటాపురం ఏప్రిల్ 3:

వెంకటాపురం మండలంలోని చిరుతపల్లి గ్రామానికి చెందిన చేలే మధు s/o లేటు రమణయ్య వయస్సు: 31 సం,,లు, గురువారం పురుగుల మందు తాగి మరణించిన దారుణ ఘటన చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు, కూలీ పని చేస్తున్న ఆయన గత కొన్ని సంవత్సరాల క్రితం మధ్యానికి బానిసై నిత్యం త్రాగి తిరుగుతూ ఇంట్లో ఏ పని పట్టించుకునేవాడు కాదు అతను తాగినప్పుడల్లా మతిస్థిమితం సరిగా లేనట్లు ప్రవర్తిస్తుండేవాడు. మృతుడు ఇంట్లో ఎవరూ లేనిది చూసి ఇంటిముందు ఉన్న పాకలో ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగుతుండగా అప్పుడు అటుగా వస్తున్న అతని బావ అయిన కొర్స సందీప్ చూసి 108 అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రి వెంకటాపురం తరలించిగా, అక్కడ డాక్టర్ సూచన మేరకు మెరుగైన వైద్యం నిమిత్తం ములుగులోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్ లో తీసుకొని వెళుతుండగా మార్గమధ్యలో మృతుడి పల్స్ పడిపోవడంతో ఏటూరు నాగారంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లి చెక్ చేయగా మృతి చెందినట్లు నిర్ధారించారు.మృతుని తల్లి అయిన చేలే సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.03) జనసముద్రం న్యూస్

భువనగిరి పట్టణ బిఆర్ఎస్ పార్టీ 17వ వార్డు అధ్యక్షుడు గాదె శ్రీనివాస్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి.వారితోపాటు మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్,మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కొలుపుల కమలాకర్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వాటర్ షెడ్ యాత్ర







జనసముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 3:
జైపూర్ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో వాటర్ షెడ్ యాత్ర ప్రారంభోత్సవ ర్యాలీలో పాల్గొన్న మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ఆవరణలో మొక్కలు నాటడం, విద్యార్థులకు పచ్చదనం అందించాలనే లక్ష్యంతో, వాతావరణ సమతుల్యత నీటి సంరక్షణ మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణ కూడా ఎంతో కీలకమని మొక్కలు నాటడం ద్వారా వాతావరణ సమతుల్యత సాధించవచ్చునని, పరిశుభ్రత , ఆరోగ్యం, పాఠశాల పరిసరాలను హరితమయంగా మార్చడం ద్వారా విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించవచ్చునని, నీటి సంరక్షణ ద్వారా భూసారాన్ని పెంపొందించి వ్యవసాయాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో వాటర్ షెడ్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడం ఎంతో అవసరం అని, చెట్ల పెంపకం మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించవచ్చునని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు,
ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈ ఓ గణపతి, జైపూర్ ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్, జైపూర్ తహసిల్దార్ వనజ రెడ్డి, ఎంపీ ఓ బాపూరావు పాల్గొన్నారు

# ప్రజలు చలివేంద్రాలను ఉపయోగించుకోవాలి





జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 3:
జైపూర్ మండలంలోని ముదిగుంట, మిట్టపల్లి, నర్వ, జైపూర్, గ్రామ పంచాయతీల పరిధిలోని బస్టాండ్ లో వద్ద వేసవికాలం దృష్ట్యా చలివేంద్రాలను, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరిగిందని, మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి డి వెంకటేశ్వరరావు తెలిపారు, మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు ప్రయాణాలు చేస్తూ ఉంటారని, కాబట్టి ప్రజల కోసం నీటి చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వీటిని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్, ఎంపీఓ శ్రీపతి బాపు రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# నూతనంగా వేస్తున్న మంచినీటి బోరు పనులను పరిశీలించిన మున్సిపల్ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఏప్రిల్.03)జనసముద్రం న్యూస్
ఘట్కేసర్ మున్సిపల్ 10వ వార్డులో నూతనంగా వేస్తున్న మంచి నీటి బోర్ వేస్తున్న పనులను పరిశీలించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో మంచి నీటి కొరత ఉంటుందన్న ఉదేశంతో గతంలో మా పాలక వర్గంగా సహకారంతో తీర్మానం చేసుకోవడం జరిగిందని ఇప్పుడు ఎండలు తీవ్రంగా ఉన్నందున గురువారం రోజున 10వ వార్డు లో ఇక్కడి ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా మంచి నీటి బోర్ వేయడం జరుగుతుంది అని,కావున ప్రజలు మంచి నీరు వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్ ముదిరాజ్,ప్రధానకార్యదర్శిబర్ల రాధాకృష్ణ ముదిరాజ్, ఈడబ్ల్యూఎస్కాలనీఅధ్యక్షుడుకేషవపట్నం ఆంజనేయులు పంతులు,శశిధరన్,కాజీపేటసత్యనారాయణ,రాజేశ్వరి, నాగభూషణం,అంజి మెస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం నేపథ్యంలో మిర్చి రైతు గుండెల్లో మంటలు

జనసముద్రం న్యూస్, పినపాక,ఏప్రిల్ 3.
అసలే ఎండాకాలం ఆపై ఉక్కపోత, ఊపిరి మెసలని ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రానున్న మూడు రోజుల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించినా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల వ్యాప్తంగా గత కొన్ని రోజుల నుండి మొదలైన వరి, మిర్చి కోతలతో రైతులు నానా యాతన పడుతున్న వేళలో మండల వ్యాప్తంగా కురుసున్న చిరు జల్లులు ఇటు వరి, అటు మిర్చి రైతుల కళ్ళల్లో కునుకు లేకుండా చేస్తుంది. ప్రభుత్వం తరఫున కొనుగోలు కేంద్రాలు తెరవక దళారుల చేతిలో దగా పడుతున్న వరి రైతు, వాతావరణం అనుకూలించక పండిన మిర్చి పంటకు గిట్టుబాటు ధర అందక మిర్చి రైతు ఒకపక్క, ఏది ఏమైనా వాతావరణం రైతన్నకు అనుకూలించి పండిన పంటకు ప్రభుత్వం ద్వారా గిట్టుబాటు ధర పొంది రైతన్న ఇంట సిరుల పంట కురిస్తే బాగుంటుంది.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతి

## -నివాళులర్పించిన దయ్యాల వెంకటేష్ కురుమ,గణేష్ కురుమ,గట్టయ్య కురుమ




మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.03) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పరిధి అంబేద్కర్ చౌరస్తా వద్ద దొడ్డి కొమురయ్య 98 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన దయ్యాల వెంకటేష్ కురమ,దయ్యాల గణేష్ కురుమ,దయ్యాల గట్టయ్య కురుమ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం రావడానికి భూమి బుక్తి విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమరవయ్య అమరత్వం ప్రధాన కారణం.ఏడవ నిజాము రాజు మీరు ఉస్మాన్ ఖాన్ కాలంలో తెలంగాణ ప్రజలు దుర్భరమైన పరిస్థితిని ఎదుర్కొన్నారు.నిజాం అండదండలతో గ్రామాల్లో జాగిర్దారులు భూస్వాములు దేశ్ముకులు దొరలు పెట్రేగిపోయి ప్రజలను విపరీతంగా పెట్రేగి ప్రజలనుపీడించిపన్ను వసూలు చేసేవారు.
విసునూర్ రామచంద్రారెడ్డి 60 గ్రామాలకు మకుటం లేని మహారాజు అతని ఆగడాలకు హద్దు పద్దు లేదు.పరమ కిరాతకుడు అతనిని ఎదిరించిన తెలంగాణ భగత్ సింగ్,గొల్ల కురుమల ముద్దుబిడ్డ నిజాంపాలనకు వ్యతిరేకంగా పోరాడిన,భూమికోసం భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా ఆ మహావీరుడికి జోహార్లు అని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# చరిత్ర పుటల్లో వక్ఫ్ బోర్డు దురాగతాల వంచిత కుటుంబాలకు దీపావళి పండుగ నేడు

## -బిజెపి మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.03)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-
భారతదేశంలో అత్యున్నత చట్టసభ చరిత్రలో మరొక కలికితురాయి,లోక సభలో సుదీర్ఘంగా వక్ఫ (సవరణ) బిల్లు ఆమోదం పొంది లక్షలాది వక్ఫ్ బాధితులకు దీపావళి తెచ్చిన శుభ సమయంలో మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ ని డిల్లీలో వారి నివాసం వద్ద శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంచుకున్న బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్మల్లికార్జునముదిరాజ్,సీనియర్ నాయకులు సుదర్శన్,వెంకటేష్ ముదిరాజ్ తదితరులు.వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు లోక సభలో ఆమోదం పొందిన సందర్భంగా దిల్లీలో మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్ ఇంటి వద్దు స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్న మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ నాయకులు.
ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచం మొత్తం గొప్ప ప్రజాస్వామిక దేశం అంటూ కీర్తింపబడే భారతదేశంలో ఓట్ల కొరకు విష





సర్పాలను పెంచి పోషించిన కాంగ్రెస్ పార్టీ,ఆ సర్పాల విషానికి బలైన పేదోడి వలె వక్ఫ్ బోర్డు బాధిత కుటుంబాలు నేడు దేశ లోక సభలో నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు అందునా ముఖ్యంగా ఇష్టారీతిన అధికారాలను రద్దు చేయడం చరిత్రాత్మక నిర్ణయం.ఈ బిల్లు వల్ల ముస్లిం లలో కూడా దశాబ్దాలుగా నిరాదరణకు గురైన షియాలు మరియు బోరా వర్గాల ప్రజల సొంతంగాబోర్డులుఏర్పాటుచేసుకోగలవు.
అధికారులు,జడ్జిల ద్వారా మాత్రమే వక్ఫ్ బోర్డు నిర్వహణ జరుగుతుంది.వక్ఫ్ బోర్డులో ఇద్దరు మహిళలు,ముస్లిం వర్గాల నుండి విద్యావంతులకు అవకాశం.ఆఖరికి ప్రభుత్వ భూములను కూడా వక్ఫ్ ఆస్తులుగా పరిగణించే అసంబద్ధ అధికారాలు తెలిగింపు.వంటి దేశంలో అందరూ సమానమే అనే రాజ్యాంగ స్ఫూర్తిని ఈ బిల్లు ద్వారా లభిస్తుంది అని ఆయన పేర్కొన్నారు.

# త్రాగునీటికి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకూడదు : ఎమ్మెల్యే పాయం

జనసముద్రం న్యూస్,పినపాక,ఏప్రిల్ 3.
రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటికి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచించారు. గురువారంపినపాకమండల పరిషత్ కార్యాలయంలో వేసవి మంచినీటి ఎద్దడి నివారణ చర్యలు లో భాగంగా ముందస్తుగా అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.
ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ
ప్రస్తుతం 23 గ్రామపంచాయతీ లలో గల గ్రామాల్లో ఎన్నిరోజులకు తాగునీటి సరఫరా చేస్తున్నారని, భూగర్భజలాలుఅడుగంటే అవకాశం ఉన్నందువలన నీటి సమస్య ఉత్పన్నమయ్యే గ్రామాలను గుర్తించి బోర్లను లోతు తవ్వడం, కొత్తబోర్లు అవసరమయ్యే ప్రాంతాలను గుర్తించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు నాలుగు రోజులలో ఆయా గ్రామాల్లో పనులు చేయించాలన్నారు. ముందస్తుగా అన్ని గ్రామాల్లో వాటర్ ట్యాంకులు శుభ్రం చేసుకోవాలని, మంచినీటి పైపులను మరమ్మతులు చేయాలని పేర్కొన్నారు.నూతన వాటర్ లైన్స్ మంజూరు చేయడం కూడా జరిగిందని తెలిపారు. వాటి పనులు త్వరగా ప్రారంభించడానికి సన్నాహాలు చేయాలని అధికారులను సూచించారు.ముందుగా క్షేత్ర స్థాయిలో తాగునీటి సరఫరా పరిస్థితి గురించి



సంబంధిత సెక్రటరీలను, అధికారులు స్పెషల్ ఆఫీసర్ లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటిసరఫరాను పునరుద్ధరించాలన్నారు.
అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, నీటి ఎద్దడి కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదన్నారు .అవసరం ఉన్నా దగ్గర ట్యాంకర్లను వినియోగించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో టోల్ ఫ్రీ, కాల్ సెంటర్ నెంబర్లు, అధికారుల నెంబర్లు ప్రతి ఒక్కరికీ తెలిసేలా ఏర్పాటు చేయాలని సూచించారు. పనులలో అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి అధికారి చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నామని వారం రోజుల్లో మరో రివ్యూ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. వారం రోజుల్లో సమస్య పూర్తిస్థాయిలో పరిష్కరించాలన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీల్, తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బ్రహ్మ దేవ్, గ్రిడ్ఏఈ మహేందర్ రెడ్డి, 23 గ్రామ పంచాయతీల సెక్రటరీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కమీషన్ల కక్కుర్తితో ఫీర్జాదిగూడలో ఆటవిక రాజ్యాన్ని తలపిస్తున్న పరిస్థితులు

## -బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి







మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.03)
జనసముద్రం న్యూస్ పీర్జాదిగూడ:-
ప్రపంచం శరవేగంగా అభివృద్ధి చెందుతూ ముందుకు సాగుతుంటే మేడ్చల్ నియోజకవర్గం ఫీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో మాత్రం కమిషన్ల కొరకు కక్కుర్తి పడి పూర్వం ఆటవిక సమాజంలో ఉన్నటువంటి విదంగా పారిశుద్యం మరియు తాగు నీరు కలిసిన వాటిని ప్రజలు ఉపయోగించాల్సిన పరిస్థితి పాలకులు మరియు అధికారుల యొక్క అసమర్ధత నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం రోజున ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఈస్ట్ అధ్యక్షుడు ప్రబాకర్ రెడ్డి,జిల్లా యువ మెర్చా అధ్యక్షుడు పవన్ రెడ్డి,బీజేపీ సీనియర్ నాయకులు బాలరాజు గౌడ్,జైపాల్ రెడ్డితో కలిసి అయోధ్య నగర్,సుమా రెసిడెన్సీ కాలనీలలో పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకవర్గం మరియు ప్రభుత్వం గొప్పలు చెప్పుకున్న స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రాం లో చేపట్టిన పనులు కమిషన్ల కొరకు అధికారులు నేతల మధ్య కొరవడిన సమన్వయం వల్ల వారు రోజు జీవితం దుర్భరంగా మారిన పరిస్థితి ఏర్పడింది అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్పొరేషన్ పరిధిలో గతంలో భారాస నేతలుగా చెలామణి అయిన వారే నేడు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులుగా రూపాంతరం చెందినప్పటికీ పనితీరు మాత్రం నాసిరకంగానే ఉన్నదని ఆయన స్పష్టం చేశారు.ఇప్పటికైనా దాంబీకలు మాని సమస్యను త్వరితగతిన పూర్తి చేయాలని లేని యడల బిజెపి పార్టీ శ్రేణులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో కాలాని అధ్యక్షులు, కార్యదర్శులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ అండ

**- కోమ్ము యల్లమ్మ రేషన్ దుకాణం నందు సన్న బియ్యం పంపిణీ**
**- డిసిసి ఓబీసీ చైర్మన్ శెట్టి రామచంద్రరావు**





జనసముద్రం న్యూస్

హుజూర్నగర్ నియోజకవర్గ అలవాల రవి న్నబియ్యం పంపిణీ ప్రారంభించిన డిసిసి ఓబీసీ సూర్యాపేట జిల్లా చైర్మన్ శెట్టి రామచంద్ర రావు.మేళ్లచెరువు మండలం రేవూరు గ్రామంలో కొమ్ము యల్లమ్మ రేషన్ దుకాణం నందు సన్నబియ్యం పంపిణీ శెట్టి రామచంద్రరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఉగాది రోజున సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో లాంచనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు అని ,ఆహార భద్రత కార్డులు కలిగిన పేదలకు రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం స్థానంలో సన్నబియ్యం ఇస్తామని రాష్ట్రంలో ప్రధాన పార్టీలన్నీ ఏళ్ల తరబడి చెబుతు వచ్చాయి కానీ కాంగ్రెస్ పార్టీ తోనే ఈ పథకం సాధ్యమైనది అని అన్నారు. గడచిన అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలోను కీలక హామీగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి మాట నిలబెట్టుకుంది అని అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 80% శాతం పేదలకు లబ్ధి చేకూరుతుందని,ఇది చాలా సంతోషకరమైన విషయం అని ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలలోకాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో విప్పకుంట్ల సుధాకర్ రెడ్డి,సాదం సత్యనారాయణ,అరమాసు శ్రీనివాసరావు, పసుపులేటిహనుమంతరావు, భూతం సత్యనారాయణ,రంగా లక్ష్మీనారాయణ, ముత్తినేని రమేష్,సీతారామయ్య, కృష్ణ, సతీష్, వెంకటేశ్వర్లు, నార్ల ఆదినారాయణ, గోవిందరాజు, లక్ష్మణరావు గ్రామపెద్దలు,కాంగ్రెస్ నాయకులు, మహిళలు,రేషన్‌కార్డుదారులుగ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.







# పెద్ద కల్వల గ్రామంలో తిను పదార్థాలు తయారు చేసే పరిశ్రమ నుండి వెలువడే పొగ కారణంగా ఇబ్బందులు పరిశ్రమను వెంటనే తొలగించాలని కలెక్టర్ కు ఫిర్యాదు





జనసముద్రం న్యూస్ : ఏప్రిల్ 3
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

పెద్దపల్లి మండలంలోని పెద్ద కల్వల గ్రామానికి చెందిన ఉప్పు సునీత గురువారం రోజు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యక్షంగా కలెక్టర్ ను కలిసి తన ఇంటి పక్క ఏర్పాటు చేసిన తిను పదార్థాలు పరిశ్రమ కారణంగా ఇబ్బందులకు గురవుతున్నానని తెలిపారు. వివరాల్లోకి వెళితే పెద్దకల్వల గ్రామంలో కెనాల్ ప్రక్కన గల తన ఇంటి నెంబర్ 4-111 కు పక్కన కోట స్వరూప ఇంటిలో తమిళనాడు రాష్ట్రం నుంచి వచ్చిన పాపుడాల స్వామి , జయ అను భార్య భర్తలు కలిసి తిని పదార్థాలు తయారు చేసే పరిశ్రమ ఏర్పాటు చేయడం ఆ పరిశ్రమ నుండి వెలువడే పొగ కారణంగా అనారోగ్య సమస్యలు , ఊపిరితిత్తుల సమస్యలు చుట్టుపక్కల నివసించే ఇండ్లలోని వారికి వాసన వస్తుందని ఆ పరిశ్రమ పక్కన వారి ఇల్లు ఉండడం వలన చాలావరకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ఉప్పు సునీత వారి భర్తతో కలిసి వచ్చి కలెక్టర్ కు తన ఆవేదనను తెలియజేశారు.

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

ఒగ్గరి ప్రశాంత్ అనే యువరైతు రెండు రోజుల క్రితం కరెంటు షాక్ తో మృతి చెందగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గురువారం గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి చెందిన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రశాంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ప్రశాంత్ కుటుంబానికి అండగా ఉండి అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.

# కురుమ యువజన సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలు



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన విప్లవ వీరుడు తెలంగాణ సాయుధ పోరాట అమరుడు దోడ్డి కొమరయ్య 98వ జయంతి వేడుకలు చొప్పదండి పట్టణంలోని కురుమ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగాయి అధ్యక్షులు జిట్ట కుమార్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ యువత దొడ్డి కొమురయ్య గారి అడుగుజాడల్లో మరియు వారి ఆశయాలు నెరవేర్చాలని కోరడం జరిగింది అలాగే ఈ వేదిక ద్వారా దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను పుస్తకాల్లో లిఖించి భావితరాలకు తెలియజేసే అవసరం ఎంతైనా ఉంది అలాగే హైదరాబాదులోని ట్యాంక్ బాండ్ పై దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజన్నల రాజు నీట్టు మునేష్, గుంటి రాజశేఖర్, గుంటి బీరయ్య, కాచు మల్లయ్య, బండారి అనిల్, జిట్ట నాగార్జున బండారి సతీష్ మరియు కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది

# సమ్మక్క సారక్కల అమ్మవారుల గద్దెలకు శంకుస్థాపన



బోనకల్ మధిర నియోజవర్గం ఖమ్మం జిల్లా
జనసముద్రం న్యూస్ గురువారం ఏప్రిల్ 3:

మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో సమ్మక్క సారక్కల అమ్మవారుల గద్దెలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడినది.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలైన బంధం నాగేశ్వరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, దొడ్డ మురళి, బంధం హుస్సేన్, బంధం నాగేశ్వరరావు, జూనియర్ లాల్ బహుదూర్‌శాస్త్రి,కొప్పుల తిరుపతిరావు, ఈ శంకుస్థాపన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram